

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 395 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | వెల : 4/-

# జపాన్‌లో సీఎం రేవంత్ పెట్టుబడుల వేట

- మారుబెనీతో వెయ్యి కోట్ల ఒప్పందం
- జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత



హైదరాబాద్

జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందాలు చేసుకుంది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది టోక్యోలో మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై ఇరువురు చర్చించారు. వెయ్యి కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ప్రాజెక్టు చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతి నిధులు సంతకాలు చేశారు. సదరు ఇండస్ట్రియల్ పార్క్‌లో జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. తద్వారా రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును

- మిగతా3లో



## రేవంత్.. ఆత్మాభిమానం ఉంటే రాజీనామా చేయ్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఇది పర్యావరణ ప్రేమికుల విజయం అంటూ వ్యాఖ్యలు
- కంచె గచ్చిబౌలి భూముల విషయంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేయాలి
- 'అధికారం తలకెక్కి, అధికార మదంతో విర్రవీగి చక్రవర్తులం అని భావిస్తే.. న్యాయ వ్యవస్థ ముందు అహంకారం తగ్గక తప్పదు.

హైదరాబాద్

గచ్చిబౌలి హెచ్‌సీయూ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడాయని కామెంట్స్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానం ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇది పర్యావరణ ప్రేమికుల విజయం అంటూ వ్యాఖ్యలు

- మిగతా3లో




## కే2-18బీ గ్రహంపై జీవం ఆనవాళ్లు

- కనుగొన్న భారత సంతతి శాస్త్రవేత్త
- జీవానికి మూలమైన కణజాలం ఆ గ్రహంపై ఉన్నట్లు గుర్తించారు
- మన సౌర కుటుంబానికి ఆవల ఉన్న కే2-18బీ గ్రహంపై.. జీవం ఆనవాళ్లు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. భూమి మీద చిన్న చిన్న జీవాలు ఉత్పత్తి చేసే కణాలకు చెందిన సిగ్నల్స్ ఆ గ్రహంపై గుర్తించినట్లు శాస్త్రవేత్తలు తమ స్టడీలో పేర్కొన్నారు.




## గ్రూప్ -1 నియామకాలకు హైకోర్టు బ్రేక్!

- గ్రూప్ 1 పరీక్షల్లో అనేక అవతవకలు జరిగాయని హైకోర్టులో 20 పిటిషన్ల వరకూ దాఖలు
- నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని స్పష్టం
- విచారణ పూర్తయ్యే వరకూ నియామక పత్రాలు ఇవ్వొద్దు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 నియామకాలకు సంబంధించి తాత్కాలిక బ్రేక్ పడింది. గ్రూప్ 1 పరీక్షల్లో అనేక అవతవకలు జరిగాయని హైకోర్టులో 20 పిటిషన్ల వరకూ దాఖలు కావడంతో వాటిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. నియామకాలకు తాత్కాలిక బ్రేక్ వేసింది. ఈ మేరకు గురువారం విచారణ చేపట్టిన హైకోర్టు.. నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని స్పష్టం చేసింది. విచారణ పూర్తయ్యే వరకూ నియామక పత్రాలు ఇవ్వొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయితే సర్టిఫికేషన్ వెరిఫికేషన్ కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. పోస్టింగ్‌లు మాత్రం తుది తీర్పు వెలువడే

- మిగతా3లో

# కుట్రలో బాగంగా రాహుల్ గాంధీపై కేసు



- మోదీకి రాహుల్ గాంధీ భయపడతారా?'
- కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వతంత్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదు
- బ్రిటీష్ వాళ్లకే గాంధీ కుటుంబం భయపడలేదు
- మోదీకి రాహుల్ గాంధీ భయపడతారా?
- అప్ఫ్టాల్ బీజేపీకి రాహుల్ గాంధీ భయపడరు.

హైదరాబాద్

నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను ఈడీ తన చార్జిషీట్ లో నమోదు చేయడాన్ని టీపీసీసీ వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టింది. దీనిలో భాగంగా నగరంలో కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ' సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు కేసులకు భయపడతారా?, దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతోంది. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వతంత్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదు. బ్రిటీష్ వాళ్లకే గాంధీ కుటుంబం భయపడలేదు. మోదీకి రాహుల్ గాంధీ భయపడతారా?, అప్ఫ్టాల్ బీజేపీకి రాహుల్ గాంధీ భయపడరు. కుట్రలో బాగంగా రాహుల్ గాంధీపై కేసు. బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తుంది పార్టీ. ఈవీఎంలతో ప్రజాస్వామ్యం మీద నమ్మకం పోతోంది. గుజరాత్‌లో

- మిగతా3లో




## మెహుల్ చోక్సీని భారత్‌కు తరలించేందుకు బెల్జియంతో సంప్రదింపులు జరుపుతున్నాం

- తమ అభ్యర్థన మేరకే అక్కడి పోలీసులు అరెస్టు చేశారు
- రూ.13,500 కోట్ల బ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి
- చోక్సీ అప్పగింతపై విదేశాంగశాఖ చర్చలు జరిపింది
- బెల్జియంతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడి
- విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్

## నడ్డా వారసుడి కోసం కసరత్తు

- జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ముందు కీలక రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాలి
- ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నారు.
- ఇప్పటికే అనేక రాష్ట్రాలకు అధ్యక్షులు ప్రకటించినప్పటికీ సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్ష ఎన్నికలు పూర్తయితే తప్ప జాతీయ అధ్యక్షుడి ఎన్నిక సాధ్యం కాదు
- సామాజిక సమీకరణాలు, సీనియారిటీ సమర్థత, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండే నేతకు జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయి.



## వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దు

- సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- "వక్ఫ్ బోర్డులో నూతన నియామకాలు చేయొద్దు
- వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దు
- వక్ఫ్, వక్ఫ్ బై యూజర్ ఆస్తులను డీ నోటిఫై చేయొద్దు వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై స్టేటస్ కో విధిస్తున్నాం
- పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు వారం రోజుల్లో సవివర రిప్లై దాఖలు చేయాలి.



# నడ్డా వారసుడి కోసం కసరత్తు

**న్యూఢిల్లీ :** భారతీయ జనతా పార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ముందు కీలక రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాల్సి ఉంది ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు అధ్యక్షులు ప్రకటించినప్పటికీ సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్ష ఎన్నికలు పూర్తయితే తప్ప జాతీయ అధ్యక్షుడి ఎన్నిక సాధ్యం కాదు. సామాజిక సమీకరణాలు, సీనియారిటీ సమర్థత, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండే నేతకు జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయి. నూతన అధ్యక్షుడి ఎంపిక పార్టీ సంస్థాగత నిర్మాణానికి కొత్త దిశను ఇవ్వడంతోపాటు రాబోయే శాసనసభ ఎన్నికల వ్యూహంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణ, కర్ణాటకలో సొంతంగా పాగా వేయాలని చూస్తున్న అధిష్ఠానం ఆచితూచి అధ్యక్ష ఎంపికపై నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన సలహాలు సూచనలు ,రాజకీయ పరిస్థితులు, సామాజిక సమీకరణాల ఆధారంగా రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తిచేయనుంది.నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో సంస్థాగత మార్పులు, ఎన్నికల వ్యూహాలపై పెద్ద ప్రభావం చూపవచ్చు. అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఏప్రిల్ సగం గడిచినప్పటికీ ఇంకా ఎన్నిక జరగలేదు. అధ్యక్షుడి ఎంపికలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే నాయకుడికి ప్రాధాన్యత ఇస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. నూతన అధ్యక్షుడు వచ్చిన తర్వాత 50 శాతం జాతీయ ప్రధాన కార్యదర్శులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. దీంతో పాటు, కొత్త అధ్యక్షుడి బృందంలో యువ నాయకులకు ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇవ్వవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం నుంచి కొంతమంది నాయకులను పార్టీ సంస్థాగత వ్యవహారాల్లోకి తీసుకునే అవకాశం ఉంది.తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రస్తుతం పలువురు నాయకుల పేర్లు రేసులో ఉన్నాయి. ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్ కుమార్, రఘునందన్ రావు, రామచంద్రరావు, డీకే అరుణ, మురలీధర్ రావు, పాయల శంకర్, చింతల



రామచంద్రా రెడ్డి సహా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జి.కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉండగా కేంద్ర మంత్రిగా బిజీగా ఉండటం వల్ల రాష్ట్రంలో పార్టీని నడిపించేందుకు కొత్త నాయకుడి అవసరం ఉందని పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికపై బీజేపీ అధిష్ఠానం పరిశీలకులతో అభిప్రాయాలని సేకరించింది. నాయకుల మధ్య అంతర్గత పోటీ, ఫిర్యాదుల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది. అధిష్టానం ఒకరిని అధ్యక్షుడిగా నిర్ణయించి మెజారిటీ జిల్లా అధ్యక్షులు చేత నామినేట్ చేయించి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసి అధికారికంగా అధ్యక్షుడు ప్రకటన పూర్తి చేస్తుంది. అధ్యక్ష పదవి ఎంపిక తెలంగాణలో బీజేపీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల వ్యూహానికి కీలకం. అధిష్ఠానం ఈ విషయంలో రెండు మూడు రోజుల్లో స్పష్టతనిచ్చే అవకాశం ఉంది.బీసీ సామాజికవర్గం.. తెలంగాణాలో పాపులారిటీ.. సహా రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెక్ పెట్టాలంటే ఈటలరకు అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రేసులో ఉన్న నేతలు సైతం ఈటల రాజేందర్‌కు అధ్యక్ష బాధ్యతలు ఇస్తే తమకు అభ్యంతరం లేదని అధిష్టానానికి తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే అనేక సందర్భాల్లో పక్క పార్టీల నుంచి వచ్చిన వారిని అధ్యక్షులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల తమిననాడు అధ్యక్షుడిగా నైనార్ నాగేంద్రన్‌ను అధ్యక్షుడిగా ప్రకటించారు. పక్కన ఉన్న ఏపీలో పురంధేశ్వరి, కన్నా లక్ష్మీ నారాయణలను అధ్యక్ష పీఠం ఎక్కించిన సందర్భాలున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సైతం ఎవరిని అధ్యక్షుడు చేసినా తనకు అభ్యంతరం లేదని చెప్పినట్లు సమాచారం.ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రంలో మంత్రివర్గంలో స్థానం రాకపోవడంతో ప్రస్తుతం ఉన్న పురంధేశ్వరిని మరోసారి కొనసాగించే అవకాశం ఉంది. పురంధేశ్వరి స్థానంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు పలువురు నేతలు రేసులో ఉన్నారు. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్యేలు పార్థ సారధి, సుజనా చౌదరి ముందు వరుసలో ఉన్నారు. సామాజిక సమీకరణాలు పార్టీ బలోపేతం లక్ష్యంగా ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక ఉండబోతున్నట్లు తెలుస్తోంది

# వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దు

**న్యూఢిల్లీ :** వక్ఫ్ సవరణ చట్టం 2025పై దేశసర్వోన్నత న్యాయస్థానం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధిస్తూ తదుపరి విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. వక్ఫ్ (సవరణ) చట్టం 2025ను సవాల్ చేస్తూ 73 పిటిషన్లు నమోదు కాగా.. గురువారం వరుసగా రెండో రోజూ సుప్రీం కోర్టు వాదనలు వింది. కొన్ని అంశాలతో ప్రాథమిక సమాధానం ఇవ్వడానికి కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వారం గడువు కోరారు. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని తెలిపారు. ఈ క్రమంలో.. వక్ఫ్ ఆస్తుల్లో ఎలాంటి మార్పు చేయొద్దని సీజేఐ నేతృత్వంలోని బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. "వక్ఫ్ బోర్డులో నూతన నియామకాలు చేయొద్దు. వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దు. వక్ఫ్, వక్ఫ్ బై యూజర్ ఆస్తులను డీ నోటిఫై చేయొద్దు వక్ఫ్ ఆస్తులు, నియామకాలపై స్టేటస్ కో విధిస్తున్నాం. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు వారం రోజుల్లో సవివర రిప్లై దాఖలు చేయాలి. మరో ఐదు రోజుల్లో రిజైండర్ దాఖలు చేయాలి" అని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌ల త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది.

గత విచారణలో(బుధవారం).. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు

వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగిస్తుంది

ఇది రాజ్యాంగ విరుద్ధమైన చట్టం

వక్ఫ్ అంటే ఇస్లాం కు అంకితమైంది

కేంద్రప్రభుత్వం తరఫు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు

జేపీసీ ద్వారా సంపూర్ణంగా అన్ని వర్గాలతో చర్చలు జరిపాము

వక్ఫ్ అనేది కేవలం చారిటీకి సంబంధించినది మాత్రమే

హిందూ ధార్మిక సంస్థలను కూడా ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి

హిందూయేతర అధికారులు హిందూ ధార్మిక సంస్థలను



నిర్వహిస్తున్నారు

వక్ఫ్ బై యూజర్ ద్వారానే అనేక మసీదులను ఏర్పాటు చేశారు

రిజిస్టర్ చేసుకోవడంలో మసీదులకున్న అభ్యంతరం ఏమిటి

**సుప్రీంకోర్టు సీజేఐ వ్యాఖ్యలు**

సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయి వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టం..అయితే ఇది దుర్వినియోగమైంది అయితే నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు కూడా ఉన్నాయి

హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా

పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా ?

హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా

ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమి లోనే ఉందని అంటున్నారు

చారిత్రక , పురావస్తు ఆస్తులను వక్ఫ్ గా ప్రకటించడానికి వీలు లేదు

కాసేపట్లో వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టులో విచారణ

**వక్ఫ్ పిటిషన్లపై విచారణ వేళ.. హైలైట్స్**

అంతకు ముందు.. వక్ఫ్ పిటిషన్ల విచారణను లైవ్ టెలికాస్ట్ కోరుతూ సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ లేఖ రాసింది. బుధవారం విచారణ టైంలో కిక్కిరిసిపోయిన కోర్టు హాల్‌లో కనీసం నిలబడటానికి కూడా స్థలం సరిపోలేదని, ఊపిరి ఆడక ఇద్దరు లాయర్లు స్పృహ కోల్పోయారని లేఖలో ప్రస్తావించింది.

**సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ హర్షం**

హైదరాబాద్: వక్ఫ్ (సవరణ) బిల్లుపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలపై ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు వైఖరి దేశవ్యాప్తంగా ముస్లింలకు ఊరట కలిగించిందన్నారు. న్యాయ వ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం చేసిందన్నారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంలో జరిగిన పరిణామాలను స్వాగతిస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే వక్ఫ్ చట్టాన్ని అడ్డుకుంటాం. బీహార్‌ను వక్ఫ్ అల్లర్లతో మరో బెంగాల్(ముర్షిదాబాద్)గా మార్చాలని వాళ్లు(కేంద్రంలోని బీజేపీ) అనుకుంటున్నారు. ఆర్జేడీ నాయకత్వంలో అది అయ్యే పని కాదు అని తేజస్వి యాదవ్ అన్నారు. వక్ఫ్ చట్టం దేశ ప్రజల మధ్య ఐక్యతను క్రమంగా తుడిచిపెట్టేందుకేనని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు వక్ఫ్ సవరణ చట్టం తెచ్చిందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. ఇది ఫెడరలిజాన్ని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘించడమేనని అన్నారాయన. రాజ్యాంగ విరుద్ధమైన ఈ చర్య ద్వారా.. ఆరెస్సెస్, బీజేపీలు వక్ఫ్ చట్టం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నాయని విమర్శించారు.

**ఇండియా కూటమి.. కలిసి పోరాడుదాం**

రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టం అడ్డుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఇండియా కలిసి రావాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పిలుపు ఇచ్చారు. సొంత దేశంలో ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వం.. సౌదీ అరేబియా, దుబాయ్ లాంటి పశ్చిమ ఆసియా దేశాల నుంచి ఆతిథ్యం మాత్రం స్వీకరిస్తున్నారని మండిపడ్డారు. ఏకతాటిపైకి వచ్చి వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీలు పోరాడాలని ఆమె అంటున్నారు.


## మెహుల్ చోక్సీని భారత్‌కు తరలించేందుకు బెల్జియంతో సంప్రదింపులు జరుపుతున్నాం

పారిపోయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ అరెస్టుపై విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. తమ అభ్యర్థన మేరకే అక్కడి పోలీసులు అరెస్టు చేశారని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఇందులో భాగంగా భారత్ నుంచి పారిపోయిన చోక్సీ కోసం దర్యాప్తు సంస్థలు భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. అప్పగింత విషయంలో బెల్జియంతో కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. రూ.13,500 కోట్ల బ్యాంకు రుణం మోసం కేసును దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. చోక్సీ అప్పగింతపై విదేశాంగశాఖ చర్చలు జరిపిందని.. బెల్జియంతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించారు. మరో వైపు 26/11 ముంబయి ఉగ్రదాడి నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్‌కు అప్పగించే విషయంపై ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. పాకిస్తాన్ ఎంత ప్రయత్నించినా.. ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రమే ఖ్యాతి తగ్గదన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమవుతారని.. ఇద్దరు నేతలు ద్వైపాక్షిక సమస్యలపై చర్చిస్తారన్నారు. అమెరికా సుంకాలపై మాట్లాడుతూ.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి రష్యా నుంచి ఆహ్వానం అందిందని.. విక్టరీ డే వేడుకల్లో భాగస్వామ్యాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. మరో వైపు కైలాస్ మానస సరోవర్ యాత్ర గురించి మాట్లాడుతూ.. యాత్ర విషయంలోనే త్వరలో ప్రకటన జారీ చేస్తామని.. త్వరలోనే తిరిగి యాత్ర ప్రారంభమవుతుందన్నారు. భారత్-చైనా మధ్య ప్రత్యక్ష విమాన సేవలపై మాట్లాడుతూ.. సూత్రప్రాయంగా విమాన కార్యకలాపాలు ప్రారంభమవుతాయని.. ఇందుకు రెండు దేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ఇరువైపులా సాంకేతిక ఏర్పాట్లపై పౌర విమానాయాన అధికారులతో సమావేశం జరిగిందని.. ఫ్రేమ్‌వర్క్‌తో సహా సంబంధిత పద్ధతులపై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బిల్లులో అని అంశాలు భారత్ అంతర్గత విషయమన్నారు. క్వాడ్ భవిష్యత్





ఉజ్వలంగా ఉందని.. త్వరలోనే క్వాడ్ శిఖరాగ్ర సమావేశం తేదీలను ప్రకటిస్తారన్నారు. యూఎస్-ఇరాన్ చర్చలను సానుకూల పరిణామంగా తెలిపారు. భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపై మాట్లాడుతూ బంగ్లాతో భారత్ సానుకూల, నిర్మాణాత్మక సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని భావిస్తుందన్నారు. వాణిజ్య సమస్యల విషయానికి వస్తే.. గత వారం ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యంపై ప్రకటించామన్నారు.

## కే2-18బీ గ్రహంపై జీవం ఆనవాళ్లు




**హైదరాబాద్:** భూమి లాంటి మరో లోకం ఉన్నట్లు ఖగోళ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. జీవానికి మూలమైన కణజాలం ఆ గ్రహంపై ఉన్నట్లు గుర్తించారు. భారత సంతతి ఖగోళ శాస్త్రవేత్త ప్రొఫెసర్ నిక్కు మధుసూదన్ ఆధ్వర్యంలో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఆ విషయాన్ని శోధించారు. మన సౌర కుటుంబానికి ఆవల ఉన్న కే2-18బీ గ్రహంపై.. జీవం ఆనవాళ్లు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. భూమి మీద చిన్న చిన్న జీవాలు ఉత్పత్తి చేసే కణాలకు చెందిన సిగ్నల్స్ ఆ గ్రహంపై గుర్తించినట్లు శాస్త్రవేత్తలు తమ స్టడీలో పేర్కొన్నారు. ద ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్‌లో ఆ పరిశోధన అంశాలను పబ్లిష్ చేశారు. జీవంతో సంబంధం ఉన్న రసాయనాలను ఆ ప్లానెట్‌పై రెండో సారి గుర్తించినట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. ఆ గ్రహంపై ఉన్న వాతావరణంలో ఆ రసాయనాలు ఉన్నట్లు నిర్ధారించారు. నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ ద్వారా ఆ రసాయనాలను గుర్తించారు. అయితే ఆ కెమికల్స్‌పై స్టడీ చేసేందుకు మరింత డేటా అవసరం ఉంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడిస్తున్నారు. త్వరలోనే మరింత ఆసక్తికరమైన సమాచారం వస్తుందని ఆశిస్తున్నట్లు పరిశోధకుడు ప్రొఫెసర్ మధుసూదన్ తెలిపారు. జీవం ఉన్నట్లు చెప్పేందుకు చాలా బలమైన ఆధారం దొరికిందని, అయితే ప్రస్తుతం అందిన సిగ్నల్‌ను ధ్రువీకరించేందుకు మరో రెండేళ్లు పట్టే అవకాశం ఉన్నట్లు చెప్పారు. కే2-18బీ గ్రహం.. భూమి కన్నా రెండున్నర రెట్ల పెద్ద సైజులో ఉంటుంది. సుమారు 700 ట్రిలియన్ల మైళ్ల దూరంలో ఉంది. అంటే దాదాపు 124 కాంతి సంవత్సరాల దూరం అన్నమాట. ఏ మానవుడు కూడా తన జీవిత కాలంలో అంత దూరం ప్రయాణించలేడని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ గ్రహం ఓ చిన్నపాటి ఎర్రటి సూర్యుడి చుట్టు చక్కర్లు కొడుతోందని, ఆ సూర్యుడి నుంచి వెళ్లిన కాంతిని స్టడీ చేసి అక్కడి వాతావరణంలో భూమిలాంటి రసాయనాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. జీవానికి సంబంధమైన డైమిథైల్ సల్ఫైడ్(డీఎంఎస్), డైమిథైల్ డైసల్ఫైడ్(డీఎండీఎస్) అక్కడి వాతావరణంలో ఉన్నట్లు శాస్త్రవేత్తలు తేల్చారు. అయితే భూమ్మీద ఈ వాయువులను సముద్ర మొక్కలు, బ్యాక్టీరియా రిలీజ్ చేస్తాయని పేర్కొన్నారు. కానీ కే2-18బీ గ్రహంపై భారీ స్థాయిలో ఆ వాయువులు ఉన్నాయని, ఇది ఆశ్చర్యానికి గురిచేస్తున్న అంశమని ప్రొఫెసర్ మధుసూదన్ తెలిపారు. భమిమీద ఉన్న వాయువు కన్నా వెయ్యి రెట్లు ఎక్కువగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఇదే పరిశోధన బృందంలో భాగస్వామిగా ఉన్న కార్డిఫ్ యూనివర్సిటీ ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ సుబిర్ సర్కార్ కూడా కీలక విషయాన్ని చెప్పారు. కే2-18బీ గ్రహంపై సముద్రం ఉన్నట్లు పరిశోధనల ద్వారా తెలుస్తోందని, దీంతో అక్కడ జీవం కూడా ఎక్కువే ఉంటుందని అనుమానిస్తున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడే ఎటువంటి విషయాన్ని నిర్ధారించలేమన్నారు. జీవానికి అనువైన వాయువులు ఆ గ్రహంపై ఉన్నాయంటే, ఆ గ్రహంపై ఆ వాయువులు ఎలా పుడుతున్నాయో తెలుసుకోవాల్సి ఉంటుందని ఎడిన్‌బర్గ్ వర్సిటీ ప్రొఫెసర్ క్యాథరిన్ హేమాన్స్ తెలిపారు. డీఎంఎస్, డీఎండీఎస్ వాయువులు.. జీవం లేని వాటి నుంచి కూడా ఉత్పత్తి అవుతాయా లేదా అన్న కోణంలో ఇప్పుడు శాస్త్రవేత్తలు పరీక్షించే పనిలో పడినట్లు తెలుస్తోంది.

## సుప్రీం కోర్టు 'గడువు'పై ఉపరాష్ట్రపతి హాట్ కామెంట్స్



**న్యూఢిల్లీ:** శాసనసభలు ఆమోదించిన బిల్లులను ఆమోదించడం లేదంటే తిప్పి పంపే విషయంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ ఇటీవల సుప్రీం కోర్టు గడువు విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ హాట్ హాట్ కామెంట్స్ చేశారు. న్యాయస్థానాలు రాష్ట్రపతిని నిర్దేశించే పరిస్థితి ఉండకూడదంటూ వ్యాఖ్యలు చేశారాయన. రాజ్యసభ ఇంటర్న్స్ 6వ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన.. న్యాయస్థానాలు రాష్ట్రపతిని నిర్దేశించే పరిస్థితి ఉండకూడదన్నారు. అదే జరిగితే రాజ్యాంగంలోకి ఆర్టికల్ 142 కింద సుప్రీం కోర్టు తనకున్న ప్రత్యేక అధికారాలను.. ప్రజాస్వామ్య శక్తులపై ఒక అణ్వాయుధాన్నే ప్రయోగించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. సుప్రీం కోర్టు నిర్దిష్ట సందర్భాల్లో ఈ అధికారాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం పడుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారాయన. తమిళనాడు పెండింగ్ బిల్లుల వ్యవహారంపై ?జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవికుమార్ తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమన్న సర్వోన్నత న్యాయస్థానం.. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని తన తీర్పులో స్పష్టం చేసింది. ఈ తీర్పు వెలువడిన తర్వాత తమిళనాడు ప్రభుత్వం 10 పెండింగ్ బిల్లుల్ని చట్టాలుగా ప్రకటించింది. అయితే అటుపై రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలే చేసింది. గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గవర్నర్ పంపిన బిల్లులను రాష్ట్రపతి ఎటూ తేల్చకపోతే అప్పుడు రాష్ట్రాలు నేరుగా తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు చెప్పడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ తీర్పుపై కేంద్రం ప్రభుత్వం సమీక్షకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఇదే వేదిక నుంచి.. ఢిల్లీ హైకోర్టు జడ్జి బంగ్లాలో నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారంపైనా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ స్పందించారు. ఘటన జరిగి నెలరోజులు గడుస్తున్నా.. ఎఫ్ఐఆర్ లేకపోవడం, దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేకపోవడం, జడ్జిలకు కలిగే ఉపశమనం గురించీ ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## మార్పు మంచిదే... ఆత్మనే మార్చకూడదు కదా!

'డూన్' స్కూల్‌లో బాలబాలికలు కలిసి చదువుకోవడాన్ని (కో%-%ఎడ్యుకే షన్) ప్రవేశపెట్టాలా? ఇది కొత్త ప్రశ్నేం కాదు. 2010లో చివరిసారి దీనిపై చర్చ జరిగింది. అప్పటి రాష్ట్ర పతి ప్రతిభా పాటిల్ స్కూల్ 75వ ఫౌండర్స్ డే కార్యక్రమంలో ఈ అంశం ప్రస్తావించారు. ఆమె ప్రతిపా దన విని మగపిల్లలు ముసిముసిగా నవ్వుకున్నారు. ఈ ఆలోచన వారి గుండెల్లో వెచ్చదనం నింపి వుంటుంది. పెద్దవారికి మాత్రం ఇదేం రుచించలేదు. కేవలం మగపిల్లల కోసం నెలకొల్పిన డూన్ స్కూల్ ఇండియాలోనే ప్రతిష్ఠాత్మక ఆశ్రమ పాఠశాల (బోర్డింగ్ స్కూలు) అని యాజమాన్యం భావిస్తుంది.

# మోదీవి కక్ష సాధింపు చర్యలు..

## మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

సిద్దిపేట జిల్లా : దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపణలు చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. ఇవాళ(గురువారం) హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి



వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

**ఈడీ కార్యాలయం ఎదుట టీ కాంగ్రెస్ ధర్నా**

హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట గురువారం తెలంగాణ కాంగ్రెస్ ధర్నా నిర్వహించనుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. నిన్న దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అందుబాటులో లేకపోవడంతో ఈ రోజుకు టీ కాంగ్రెస్ ధర్నాను వాయిదా వేసింది. ఇవాళ ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం ఎదుట టీ కాంగ్రెస్ ధర్నా చేపట్టనుంది.

# సురానా ఇంట్లో భారీగా నగదు, పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం

**హైదరాబాద్:** సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో ఎన్‌ఫోర్స్‌నమెంట్ డైరక్టరేట్ అధికారులు రెండోసారి చేపట్టిన సోదాలు ముగిసాయి. సురానా ఇండస్ట్రీస్ ఎండి నరేంద్ర సురానా ఇంట్లో భారీగా నగదు .. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సురానా పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి అక్రమ లావాదేవులకు పాల్పడినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. బ్యాంకులో నుంచి తీసుకున్న రుణంతో షేల్ కంపెనీలకు నిధుల బదలాయింపు చేశారని, పెద్ద మొత్తంలో రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్టు అధికారులు నిర్ధారించారు. అనుబంధ కంపెనీలు సాయి సూర్య డెవలపర్స్ సతీష్ ఇంట్లో కూడా భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. సాయి సూర్య సురానా కార్యాలయాల్లో కోట్లలో నగదుతో పాటు పలు డాక్యుమెట్స్ స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితమే సాయి సూర్య డెవలపర్స్ సతీష్‌ను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వట్టి నాగులపల్లిలో సతీష్ వెంచర్ పేరుతో డబ్బులు వసూలు చేసి మోసం చేశారు. సైబరాబాద్ పోలీస్ కేసు ఆధారంగా సాయి సూర్య డెవలపర్స్‌పై ఈడీ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది.

**రూ.13 వేల కోట్ల మేర కుచ్చుటోపీ...**

కాగా వివిధ బ్యాంకులకు రూ.13 వేల కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టిన కేసులో రియల్‌ఎస్టేట్ సంస్థ సురానా గ్రూప్, దాని అనుబంధ సంస్థలు- సాయిసూర్య డెవలపర్స్, ఆర్యవన్ ఎనర్జీలపై చెన్నైవిభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. ఈ మోసాలపై ఐడీబీఐ బ్యాంకు అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో 2019లోనే బెంగళూరు విభాగం సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగా మనీల్యాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగింది. సురానా గ్రూప్ చైర్మన్, ఇతర డైరెక్టర్లు చెన్నైలో నివసిస్తున్నా.. వారికి హైదరాబాద్‌లో వ్యాపారాలున్నాయి. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాన్ని.. అనుబంధ సంస్థలకు అక్రమంగా మళ్లించినట్లు ఈడీ




గుర్తించింది. దీంతో..హైదరాబాద్‌లోని సురానా గ్రూప్, సాయిసూర్య, ఆర్యవన్ ఎనర్జీ కార్యాలయాలు, వాటి డైరెక్టర్ల ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఈ క్రమంలో బోయినపల్లి డైమండ్ పాయింట్ సమీపంలోని అరిహంట్ కార్డు మాస్టర్ ఎన్‌క్లేవ్ కాలనీలోని సురానా యజమానుల ఇంట్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఈడీ అధికారుల సోదాలు కొనసాగాయి. కీలకమైన పత్రాలు, భూముల డాక్యు మెంట్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు.. సురానా గ్రూప్ ఎండీ దేవేందర్ సురా నా ఇళ్లు, కార్యాలయాలు, సాయిసూర్య, ఆర్యవన్ ఎనర్జీ కార్యాలయాల్లోనూ ఈడీ సోదాలు జరిగాయి. కాగా.. సాయిసూర్య డెవలపర్స్ ఎండీ సతీశ్‌చంద్ర గుప్తాపై ఇటీవలే పోలీసులకు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. అపార్ట్‌మెంట్లు, విల్లాలు కట్టిస్తామంటూ ప్రీలాంచ్‌పేరిట కోట్లను వసూలు చేసి, మోసగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**రూ.113.32 కోట్ల విలువైన స్థిరచరాస్తుల జప్తు..**

గతంలో సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీలకు చెందిన రూ.113.32 కోట్ల విలువైన స్థిరచరాస్తులను తాత్కాలికంగా ఈడీ అధికారులు జప్తు చేశారు. తమ బంధువులు, సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీ ఉద్యోగులను డైరెక్టర్లుగా నియమించి దినేష్ చంద్ సురానా బ్యాంకులను మోసం చేశారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. సురానా గ్రూప్ కేమన్ ఐలాండ్‌తో పాటు బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్‌లలో డమ్మీ డైరెక్టర్లను నియామకం చేసి.. ఆయా కంపెనీల్లోకి బ్యాంకు రుణాలను సురానా మళ్లించారు. సింగపూర్‌లో నాలుగు కంపెనీలు స్థాపించి వస్తువుల ఎగుమతి చేసి ఆ డబ్బును సురానా భారతదేశంలో అందుకున్నారు. దారి మళ్లించిన నిధులలో కొంత భాగాన్ని వివిధ బినామీ, కంపెనీల పేర్లలో చరాస్తులు, స్థిరాస్తులను కొనుగోలు చేయడానికి ఉపయోగించినట్టు ఈడీ అధికారులు నిర్ధారించారు. సోదాలు ముగిసాయి.

# భూభారతి వర్సెస్ ధరణి...

**హైదరాబాద్ :** ధరణిని బంగాళాఖాతంలో కలుపుతూ తెలంగాణలో సరికొత్తగా భూభారతి వచ్చేసింది. ఇన్నాళ్లు రైతుల సహనాన్ని పరీక్షించిన ధరణికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లుచీటి పలికింది. భూ హక్కుల నిర్వహణలో నవ శకాన్ని మొదలు పెట్టింది. రైతుల భూముల హక్కులకు భద్రత, భరోసా ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం సరికొత్తగా తెచ్చిన భూభారతి చట్టం చాలా లెక్కలకు పరిష్కారంగా వచ్చింది. ఉన్నది ఉన్నట్లు.. లెక్కలు పక్కాగా, సమస్యలు తీర్చేలా భూభారతి ఉండబోతోంది. ఇంతకీఒక్కటేమిటి.. ఇలా ఎన్నెన్నో అవకాశాలను, పారదర్శకతను తీసుకొస్తూ తెలంగాణలో భూ భారతి వచ్చేసింది. రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా కొత్త వ్యవస్థ వచ్చింది. ప్రతిదానికి కోర్టుల దాకా వెళ్లాల్సిన పని లేదు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ఇలా స్టెప్ బై స్టెప్ పరిష్కార మార్గాలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు, ఇతర లావాదేవీలన్నీ భూభారతి పోర్టల్ ద్వారానే జరగనున్నాయి. గతంలో ధరణి పోర్టల్ అమలులోకి వచ్చినప్పుడు తలెత్తిన సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రైతులకు అర్థమయ్యేలా 33 మాడ్యూల్స్‌ను 6కు కుదించి యూజర్ ఫ్రెండ్లీగా పోర్టల్‌ను రూపొందించారు. భూభారతి చట్టంలోని 23 అంశాలను దశలవారీగా అమలు చేయనున్నారు. మొదటి దశలో భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించిన అంశాలను అమలు చేస్తారు.పోర్టల్ నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తుతున్నాయా అన్నది తెలుసుకునేందుకు నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాల్లో ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద స్టడీ చేస్తోంది. భూభారతి పోర్టల్ ద్వారా రైతులు భూమి రిజిస్ట్రేషన్, యజమాని పేరు మార్పు, వివాదాలపై అప్పీల్, రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో తప్పులు సరిచేయడం, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చడం వంటి పనులు చేసుకోవచ్చు.అంతేకాకుండా భూమికి సంబంధించిన ఇతర సమాచారం, నిషిద్ధ భూముల వివరాలు, సర్వే నంబర్ లేదా పట్టాదారు పాస్‌బుక్ నంబర్‌తో భూమి హక్కుల గురించి తెలుసుకోవచ్చు. భూమి మార్కెట్ విలువ, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్, రిజిస్టర్డ్ పత్రాల సమాచారం, భూమి సంబంధిత ఫీజులు ఆన్‌లైన్‌లో చెల్లించే ఈ-చలాన్ సౌకర్యం కూడా ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉంటుంది.హక్కుల రికార్డులో తప్పుల సవరణలతో పాటు అక్రమంగా పట్టాలైన ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు కొత్త ఖీఖీ చట్టం మోక్షం కల్పించబోతోంది. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ఇంటి స్థలాలకు, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక హక్కుల రికార్డు అందుబాటులోకి రానున్నాయి. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు భూసమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీల్ వ్యవస్థను తీసుకురానున్నారు.భూ రికార్డుల్లో కీలకమైంది, సమస్యాత్మకమైందేంటంటే.. హక్కుల రికార్డులు, తప్పొప్పుల సవరణలే. దీన్ని తాజా చట్టంలో ఈజీ చేశారు. భూరికార్డుల్లో తమ వివరాలు తప్పుగా నమోదైనవారు, భూమి వివరాలు నమోదుకానివారు భూభారతి పోర్టల్‌లో దరఖాస్తు చేసి, సవరించుకోవచ్చు. చట్టం అమల్లోకి వచ్చిననాటి నుంచి ఏడాదిలోపు అప్లై చేసుకోవాలి. దరఖాస్తుదారు సెల్ఫ్ డిక్లరేషన్ తో పాటు పాస్ బుక్, టైటిల్ డీడ్, పహాణీ, ఇతర ఆధారాలను చూపాలి. అధికారులు ఆ భూమితో సంబంధం ఉన్నవారందరికీ నోటీసులు ఇస్తారు.ఎవరైనా వారంలో అభ్యంతరాలు రాతపూర్వకంగా అందించాలి. లేదంటే కేసు మెరిట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. అభ్యంతరాలు వస్తే విచారణ చేపట్టి 60 రోజుల్లో పరిష్కరిస్తారు. అధికారులు ఇచ్చిన ఉత్తర్వుల మీద నెక్ట్స్ తహసీల్దార్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. అక్కడా న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, ఆపై కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. వారు 30 రోజుల వ్యవధిలో సమాధానం ఇవ్వాలి.హక్కుల నమోదు అధికారి ప్రతి గ్రామంలోని అన్ని భూముల వివరాలతో హక్కుల రికార్డు తయారు చేసి, భూభారతి పోర్టల్‌లో అందుబాటులో ఉంచాలి. ఆబాది, వ్యవసాయేతర భూముల కోసం ప్రత్యేక రిజిస్టర్‌ను గ్రామాల వారీగా తయారు చేసి భూభారతి పోర్టల్‌లో ఇచ్చిన ఫారంలో నమోదు చేయాలి. ఈ భూములపై సర్వే నిర్వహించి మ్యాప్ తయారు చేయాలి. ఇక వివాదాలు లేకుండా, ఆ భూమిపై పూర్తి హక్కులున్న వారికి తహసీల్దార్ తాత్కాలిక భూధార్ కార్డు జారీ చేస్తారు. తర్వాత సర్వే, మ్యాపింగ్ ప్రక్రియలు పూర్తి చేసి శాశ్వత భూధార్ కార్డు ఇస్తారు. ఇక హక్కుల వివరాలు అన్నీ సక్రమంగా ఉంటే.. దరఖాస్తు చేసుకున్నవారికి పాస్ పుస్తకం, టైటిల్ డీడ్ జారీ చేస్తారు.భూముల క్రయవిక్రయదారులు భూ భారతి పోర్టల్‌లో స్లాట్‌బుక్ చేసుకుని.. వివరాలను నమోదు చేయాలి. స్లాట్ ఉన్న రోజున గిఫ్ట్ డీడ్, సేల్‌డీడ్, పాస్‌పుస్తకం, టైటిల్ డీడ్, సీసీఎల్ఏ ఇచ్చిన తేదీ నుంచి సర్వే మ్యాప్ తదితర అవసరమైన పత్రాలు అందజేయాలి. రిజిస్ట్రార్ అవన్నీ పరిశీలించి.. హక్కుల రికార్డులోని వివరాలతో సరిపోల్చుతారు. అన్నీ సక్రమంగా ఉంటే వెంటనే రిజిస్ట్రేషన్ అయిపోతుంది.తహసీల్దార్ రికార్డులో కొనుగోలుదారు పేరు చేర్చుతారు. కొత్త పాస్ పుస్తకం ఇస్తారు. ఇవే కాదు.. రైతులకు ఉచిత న్యాయ సహాయం, పాస్ బుక్ లలో భూమి పటం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు ట్యాంపర్ చేస్తే రద్దు చేసే అధికారం, భూమి హక్కులు ఏ రూపంలో వచ్చినా మ్యుటేషన్ చేసే వెసులుబాటు, భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీలేట్ వ్యవస్థ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కు ముందు భూముల సర్వే ఇలాంటివెన్నో ఇప్పుడు భూభారతితో అందుబాటులోకి వచ్చాయి.

## జపాన్‌లో సీఎం రేవంత్ పెట్టుబడుల వేట..

-మొదటిపేజీ తరువాయి



ఆకర్షించే అవకాశం ఉంది. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని చెప్పారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతను మారుబేని నెక్ట్స్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా ప్రశంసించారు. తెలంగాణలో అవకాశాలను వినియోగించుకునేందుకు ముందు వరుసలో ఉంటామని చెప్పారు. కాగా, మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఫుడ్, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉందీ కంపెనీ.

## కుట్రలో బాగంగా రాహుల్ గాంధీపై కేసు

-మొదటిపేజీ తరువాయి

మోదీకి రాహుల్ గాంధీ సవాల్ చేయడంతో కేసులు బనాయిస్తున్నారు' అని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు.

**ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై సమీక్ష**

ంతకుముందు పుప్పలగూడ పరిసరాల్లో 400 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు సంబంధించిన అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమలు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆ వీడియోలను చూసి మోదీ పొరబడ్డారు: మహేశ్ కుమార్ గౌడ్

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫేక్ వీడియోలను చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొరపాటుపడ్డారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. అవి నకిలీ వీడియోలని వెల్లడైన తర్వాత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 'ఎక్స్'లో ఉంచిన వీడియోలను తొలగించారని తెలిపారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటీకరణ అవుతాయని భావించిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పరిరక్షించిందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించిందని ఆరోపించారు. కేటీఆర్ తన అనుచరులకు వేలాది ఎకరాలు కట్టబెట్టారని విమర్శించారు. ఎకరం రూ. 100 కోట్లు పలికే భూములను కూడా రూ. 30 లక్షలకే విక్రయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి హైకోర్టు పలుమార్లు మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు.


## గ్రూప్ -1 నియామకాలకు హైకోర్టు బ్రేక్!

-మొదటిపేజీ తరువాయి

వరకూ ఇవ్వొద్దని క్లియర్ గా స్పష్టం చేసింది. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్ 1 పరీక్ష ప్రశ్నాపత్రం లీకవడంతో రద్దయింది. తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్-1 పరీక్షను మళ్లీ నిర్వహించింది. అయితే పరీక్షను వాయిదా వేయాలని కొందరు అభ్యర్థులు డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా పరీక్ష నిర్వహించింది. దీనిపై సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఫలితాలు విడుదల చేయడానికి ఎటువంటి ఆటంకం ఏర్పడలేదు. అయితే గ్రూప్-1 సరీక్షల్లో అవతవకలు జరిగాయని పలు పిటిషన్లు దాఖలు కావడంతో నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించింది. యథావిధిగా సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, కాకపోతే తుది తీర్పు ఇచ్చే వరకూ పోస్టింగ్‌లు ఇవ్వొద్దని హైకోర్టు తన ఆదేశాల్లో పేర్కొదది. దాంతో తమ నియామకాల కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న అభ్యర్థుల్లో నిరాశ అలముకుంది. మళ్లీ గ్రూప్-1 పరిస్థితి ఇలా టర్న్ తీసుకుందేమిటని అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది.

## రేవంత్.. ఆత్మాభిమానం ఉంటే రాజీనామా చేయ్

-మొదటిపేజీ తరువాయి




చేశారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేయాలన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'అధికారం తలకెక్కి, అధికార మదంతో విర్రవీగి చక్రవర్తులం అని భావిస్తే.. న్యాయ వ్యవస్థ ముందు అహంకారం తగ్గక తప్పదు. నిన్న సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలతో సీఎం రాజీనామా చేసి పోవాలి. కానీ అక్కడ ఉంది రేవంత్ రెడ్డి. ఆయన అన్ని పట్టించుకోని వ్యక్తి. కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ఇది విద్యార్థుల, అధ్యాపకుల, సపోర్ట్ చేసిన అందరి విజయం' అని చెప్పుకొచ్చారు. ఆర్ఆర్ టాక్స్ అని , హెచ్‌సీయూలో ఏదో జరుగుతుందని ప్రధాని మోదీ మాట్లాడటం కాదు. సీబీఐ, సీవీసీ, సిట్టింగ్ జడ్జీతో ఇన్వెస్టిగేషన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సెంట్రల్ కమిటీతో విచారణ చేయాలి. రాహుల్ ఎక్కడ ఆపద ఉంటే అక్కడ ఉంటా అన్నారు. కానీ, ఇక్కడ మాత్రం పత్తా లేడు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడటానికి బీజేపీ ఆరాటపడుతోంది. భారత ప్రభుత్వం డైలాగులు కొడితే సరిపోదు. గుంట నక్కలు అని డైలాగ్ కొట్టిన ముఖ్యమంత్రికి సుప్రీంకోర్ట్ వాతలు పెట్టింది. కొందరు పోలీస్ అధికారులు కేసులు పెడుతున్నారు వారు కూడా ఊచాలు లెక్కబెట్టాల్సి వస్తుంది. సుప్రీంతీర్పును స్వాగతిస్తున్నాము. రేవంత్ అధికారులను బలి పశువులను చేస్తున్నారు. అంతా మంచి జరిగితే క్రెడిట్ నాది అంటారు రేవంత్. ఏదైనా జరిగితే అధికారులది తప్పు అంటున్నారు. రెండు జాతీయ పార్టీలు ఒకటే. రేవంత్ రెడ్డి దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా ప్రజల మాటలు వింటే చెవుల నుండి రక్తం కారుతుంది. ప్రజలే తిరగబడి బాంగ్లాదేశ్ లాగా ఈ ప్రభుత్వాన్ని కూల్చేస్తారు. కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమే. రేవంత్ రెడ్డి ఈ ఐదేళ్లు సీఎంగా ఉండాలి ఆ తర్వాత వచ్చే 20ఏళ్ళు కాంగ్రెస్‌కు ఒక్కరు కూడా ఓటు వేయరు. రేవంతే ముఖ్యమంత్రిగా ఉండాలని నేను కోరుకుంటున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు.

# సంపాదకీయం

## ప్రపంచ శాంతికి ట్రంప్ తూట్లు?

డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచం ఒక అనూహ్యమైన ఉద్రిక్తతలోకి నెట్టబడింది. ఆయన ఆడంబరమైన ప్రకటనలు, దూకుడైన విధాన ప్రతిపాదనలు, సాంప్రదాయేతర దౌత్యపరమైన చర్యలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర స్పందనలను రేకెత్తించాయి. ఇరాన్‌పై, దాని అణుఆయుధ కార్యక్రమం కారణంగా బాంబుల వర్షం కురిపిస్తామని బెదిరించడం నుండి, రష్యాపై భారీ సుంకాలతో హెచ్చరించడం, గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో విలీనం చేయాలని ప్రతిపాదించడం,గాజా వంటి సంఘర్షణ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చాలని సూచించడం వరకు– ట్రంప్ రెండవ పదవీకాలం ప్రపంచ స్థిరత్వాన్ని సవాలు చేసే ఉద్విగ్న ప్రకటనలతో ప్రారంభమైంది. ఈ పరిణామాలతో దేశాలు జీర్ణించుకుంటున్న సమయంలో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ట్రంప్ బెదిరింపులు శత్రుదేశాలకు మాత్రమే పరిమితం కాదు. దీర్ఘకాల స్నేహిత దేశాలు కూడా ఆయన ఆర్థిక ఆగ్రహానికి గురవుతున్నాయి. రష్యాను ఎదుర్కోవడంలో నాటో వ్యూహాత్మక ప్రాముఖ్యత, చైనాకు ప్రతిబంధకంగా భారత్ పాత్రను దృష్టిలో ఉంచుకుంటే ఈ చర్య విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. ఎక్స్‌లోని పోస్టులు ఈ విషయంపై అవిశ్వాసం, ఆందోళనలను ప్రతిబింబిస్తున్నాయి. వినియోగదారులు 'రష్యాతో సరిహద్దు కారణంగా పోలాండ్‌ను లేదా చైనాతో సరిహద్దు కారణంగా భారత్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుందా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ అభిప్రాయాలు ఊహాజనితమైనప్పటికీ ట్రంప్ లావాదేవీ దృక్పథం పట్ల పెరుగుతున్న అసౌకర్యాన్ని సూచిస్తున్నాయి. ట్రంప్ ఎప్పుడు ఏం మాట్లాడతాడో, ఏం చేస్తాడో ఊహకు అందకుండా ఉంది. మంగోలియా గురించి ఇటువంటి చర్చలలో ప్రస్తావన, తక్కువ ప్రాముఖ్యత కలిగినప్పటికీ, ఒకే రకమైన భద్రతా తర్కాన్ని అన్నిటికీ వర్తింపజేయడం అసంగతతను హైలైట్ చేస్తుంది. రష్యా చైనాల మధ్య ఉన్న మంగోలియా తటస్థతను కాపాడుతూ వచ్చింది. అలాగే యుఎస్ జోక్యాన్ని సమర్థించే వ్యూహాత్మక ప్రాముఖ్యత కనపడటం లేదు. అయినప్పటికీ, ట్రంప్ ప్రకటనలు ఇటువంటి ఊహాగానాలకు ఆజ్యం పోస్తున్నాయి. గతం నుండి స్నేహంగా ఉన్న దేశాలతో కూడా విశ్వాసాన్ని క్షీణింపజేస్తూ, ఇతర దేశాలన్నీ ఆయన భౌగోళిక రాజకీయ ఆటలో పపెట్‌గా మారతామని భయపడుతున్నాయి. ఈ బెదిరింపుల తాకిడిలో, ఐక్యరాష్ట్ర సమితి భద్రతా మండలి తన శక్తిని కోల్పోయి, నిశ్శబ్దంగా ఉంది. దానికి ఉన్న ఆర్థిక వనరులను ట్రంప్ కట్ చేశారు. డిసెంబర్ 5, 2024న అట్లాంటిక్ కౌన్సిల్ హెచ్చరించిన ప్రకారం, ట్రంప్ చర్యలు అమెరికా ప్రపంచ నాయకత్వం నుండి వైదొలగడాన్ని సూచించవచ్చు. ఈ ఆందోళన 2025 లో ఆయన విధానాలు వెల్లడవుతున్న కొద్దీ మరింత తీవ్రమైంది. రష్యా, చైనా వీటో అధికారం కలిగిన శాశ్వత సభ్యదేశాలు, ట్రంప్ చర్యలు పాశ్చాత్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నప్పుడు ఆయనను ఖండించడానికి అవి తమ శక్తిని చూపించలేని దీనస్థితికి అవి చేరుకున్నాయి. ఉక్రెయిన్‌కు యుఎస్ సహాయాన్ని నిలిపివేయడాన్ని 'శాంతి వైపు ఒక అడుగు'గా మార్చి 4న 'ది గార్డియన్' లో ప్రశంసించింది. ట్రంప్ నాయకత్వంలో యుఎస్, మరొక వీటో శక్తికలిగిన సభ్యదేశం, స్వీయ-నియంత్రణ చేసుకునే అవకాశం లేదు. ఫ్రాన్స్, యుకెలను నాటోలో అమెరికా సైనిక సహాయంపై ఆధారపడే ఏకైక శాశ్వత సభ్య దేశాలుగా వదిలివేసింది. ఈ స్తబ్దత విమర్శలను రేకెత్తించింది. మార్చి 2న 'ది కన్వర్సేషన్' పేర్కొన్న ప్రకారం, ట్రంప్ ప్రవర్తన ఐక్యరాజ్య సమితి సెక్యూరిటీ కౌన్సిల్ విశ్వసనీయతను అమెరికా క్షీణింపజేస్తోంది. చైనా, భారత్, రష్యా, కెనడా, యూరోపియన్ దేశాలు, ఇరాన్, లెబనాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు అమెరికాను ఒంటరిగా చేసి హాని చేయగలవా అనే ప్రశ్న ఆకర్షణీయమైనది? సంక్లిష్టమైనది కూడా! ఈ దేశాలు సమష్టిగా గణనీయమైన ఆర్థిక, సైనిక, దౌత్యపరమైన శక్తిని కలిగి ఉన్నాయి. డిసెంబర్ 5, 2024 ఫైనాన్షియల్ టైమ్స్ ఇంటర్వ్యూలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే పేర్కొన్నట్టు చైనా రష్యా మధ్య పెరుగుతున్న స్నేహ, సమన్వయం, ఇరాన్, ఉత్తర కొరియాతో బలపడి ఒక శక్తివంతమైన బ్లాక్‌ను ఏర్పర్చే అవకాశం ఉంది. చైనాతో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ భారత్ సంప్రదాయేతర సంఘీభావ చరిత్రను కలిగి ఉంది. సుంకాల ఒత్తిడితో యుఎస్ నుండి దూరమవవచ్చు. ట్రంప్ బెదిరింపులతో కలవరపడిన నాటో దేశాలు, మార్చి 4న ది గార్డియన్ ప్రకారం, ఇయు కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఎ 800 బిలియన్ రక్షణ బడ్జెట్‌ను ప్రతిపాదించడంతో స్వాతంత్ర్యం వైపు అడుగులు వేస్తున్నాయి. అయినప్పటికీ, ఐక్యత సాధ్యం కావడం కష్టంగా ఉంది. మార్చి 3న 'టైమ్' సూచించిన ప్రకారం, యుఎస్‌తో సన్నిహిత పొరుగు, ఆర్థిక భాగస్వామిగా ఉన్న కెనడా వ్యాపార స్థిరత్వాన్ని ప్రాధాన్యతగా చేసుకుని వ్యతిరేకతకు నాయకత్వం వహించే అవకాశం లేదు. లెబనాన్, అంతర్గత సంఘర్షణలలో చిక్కుకుని, అమెరికాను సమర్థవంతంగా సవాలు చేసే సామర్థ్యం లేకుండా ఉంది. ఉత్తర కొరియా ఒంటరితనం దాని ప్రభావాన్ని రెచ్చగొట్టడం వరకే పరిమితం చేస్తుంది. ఎక్స్‌లో ట్రెండింగ్ పోస్టులు ఈ విచ్ఛిన్నతను గురించి విచారం వ్యక్తం చేస్తున్నాయి. ఒక వినియోగదారు 'అమెరికాను ఓడించడానికి వారు ఏమీ చేయలేరా?' అని ప్రశ్నించారు. వాస్తవం ఏమిటంటే యుఎస్ డాలర్, మార్కెట్‌లపై ఆర్థికంగా ఆధారపడటం అమెరికాను ఒంటరిగా చేయడం కోసం ఏకీకృత ప్రయత్నాన్ని సంక్లిష్టం చేస్తుంది. ఫిబ్రవరి 21న ఫోర్బ్స్ విశ్లేషణ ప్రకారం, ట్రంప్ సుంకాలు అంతరాయం కలిగించినప్పటికీ ఈ ఆధారపడటాన్ని ఆయన ప్రయోజనం కోసం ఉపయోగించుకుంటున్నాయి. ట్రంప్ వ్యూహం, భయం, ఆర్థిక ఒత్తిడి ద్వారా ప్రపంచాన్ని తన ఇష్టానికి లొంగమని ఒత్తిడి చేయగలదనే నమ్మకంతో అమెరికా ఉంది. ఇరాన్‌పై బాంబు దాడులు, రష్యాపై సుంకాలు, స్నేహిత దేశాలను బెదిరించడం వంటివి అమెరికా లాభం ఇతరులకు నష్టంగా ఉండాలనే శూన్య -సమీకరణ దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అయితే ఈ విధానం విఫలమయ్యే ప్రమాదం కూడా ఉంది. ఫిబ్రవరి 28న రెస్పాన్సిబుల్ స్టేట్ క్రాఫ్ట్ ఉక్రెయిన్, యూరప్‌ను దూరం చేయడం రష్యాకు వ్యతిరేకంగా యుఎస్ స్థానాన్ని బలహీనపరుస్తుందని హెచ్చరించింది.అదే సమయంలో మార్చి 1న న్యూస్‌వీక్ మాజీ యుఎస్ రాయబారి జాన్ బోల్టన్ ట్రంప్ పుతిన్‌తో సమన్వయాన్ని 'సిగ్గుచేటు' గా విమర్శించారు. మార్చి 3న వాషింగ్టన్ పోస్ట్ సుంకాల ఆర్థిక పరిణామాలను హైలైట్ చేసింది. యుఎస్ ఆర్థిక మాంద్యం గురించి భయాలను సూచిస్తూ మార్చి 9 'టైమ్' ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ బలహీనతను తోసిపుచ్చినప్పటికీ, అది ఆయన ప్రభావాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. అంతేకాక, జెలెన్‌స్కీని 'సర్వాధికారి' అని పిలవడం (ఫోర్బ్స్ ఫిబ్రవరి 21) లేదా యూరోపియన్ నాయకులను అవమానించడం వంటి ట్రంప్ విధానాలు అమెరికా ఎప్పటినుంచో ఆధారపడిన సాఫ్ట్ పవర్‌ను క్షీణింపజేస్తాయి. మార్చి 2న ది కన్వర్సేషన్ హెచ్చరించిన ప్రకారం, ఇది జపాన్, దక్షిణ కొరియా వంటి స్నేహిత దేశాలకు యుఎస్ హామీలు నమ్మదగినవి కావని సంకేతాన్ని ఇస్తున్నది. ఆసియాలో అణు వ్యాప్తిని ప్రేరేపించే అవకాశం ఉంది. అమెరికాను నమ్మకమైన భాగస్వామిగా కాకుండా లావాదేవీ దౌర్జన్యకర్తగా దేశాలు గ్రహిస్తే అవి రష్యా-, చైనా ఆకాంక్షను బలోపేతం చేస్తూ ప్రత్యామ్నాయ సమన్వయాలను వెతకవచ్చు. నిశ్శబ్దంగా ఉండడం ఒక ఎంపిక కాదు. అమెరికాతో సైనిక ఘర్షణ అసంభవమైనది, అవాంఛనీయమైనప్పటికీ, దేశాలు ట్రంప్ బెదిరింపులను సమన్వయ దౌత్యం, ఆర్థిక ప్రతిచర్యల ద్వారా ఎదుర్కోవాలి. ఫిబ్రవరి 28న న్యూస్‌వీక్ నివేదించిన ప్రకారం, ఓవల్ ఆఫీస్ వివాదం తర్వాత యూరోపియన్ నాయకులు జెలెన్‌స్కీకి వెంటనే మద్దతు ప్రకటించడం ఒక ఆదర్శంగా నిలుస్తుంది. పోలాండ్ డొనాల్డ్ ట్రంప్, జర్మనీ ఫ్రెడరిక్ మెర్జ్ ఉక్రెయిన్‌తో ఐక్యతను ప్రతిజ్ఞ చేశారు. ట్రంప్ ఒత్తిడిని ధిక్కరించే సంకల్పాన్ని సూచించారు. సుంకాల బెదిరింపులను ఎదుర్కొంటున్న భారత్, మార్చి 7న బిబిసి న్యూస్ ఊహించిన ప్రకారం, యుకె, యుఎస్ సుంకాల చర్చల మధ్య తన సొంత లెవీలతో ప్రతీకారం తీర్చుకోవచ్చు. ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలి అడ్డంకుల్లో ఉన్నప్పటికీ యుఎస్ వీటో అధికారం వర్తించని జనరల్ అసెంబ్లీ ద్వారా చిన్న దేశాల స్వరాన్ని వినిపించగలదు. కెనడా, ఆస్ట్రేలియా, జపాన్, ఇయు వంటి మధ్యస్థ శక్తుల సమాహారం ఉద్రిక్తతను నివారిస్తూ, సార్వభౌమత్వాన్ని నొక్కిచెప్పే సమతుల్య ప్రతిస్పందనను రూపొందించవచ్చు. దీనికి విరుద్ధంగా, నిశ్శబ్దం ట్రంప్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సహిస్తుంది. ఒక విరామ బిందువు వచ్చేవరకు పరిమితులను పరీక్షిస్తుంది. డొనాల్డ్ ట్రంప్ రెండవ పదవీ కాలం అంతర్జాతీయ సంబంధాల పునాదులను సవాలు చేసే బెదిరింపుల తుఫానును విడుదల చేసింది. టెహ్రాన్ నుండి మాస్కో వరకు, గ్రీన్‌లాండ్ నుండి గాజా వరకు ఆయన మాటలు, చర్యలు యుఎస్ విధానంలో సమూలమైన మార్పును సూచిస్తున్నాయి.


# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల తొలి రాజధాని

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు , శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహా రాష్ట్ర లోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లా నే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందు గల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజుల కు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను , కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో , ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతిపతిస" అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేద్రముగా ఏలిన చివరి శు ంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగోబదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకంనిస" ఆని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాత వాహనుడు ఆంధ్ర గోపులను , శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాతవాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వివరించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదావరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు శ్రీముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టం అవుతున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ.రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిసున్నది. స్థానికుల, దాతల చేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన - నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు , చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్రమాలను చేపట్టడంలో ఆలసత్వాన్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీ భూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా నైనా గ్రహించిన జిల్లా మేధావి వర్గం, కోటి లింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలని గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు కవిత, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, కుర్రా జితేంద్ర బాబు లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షించే ప్రయత్నం చేసింది. అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగలమని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిరక్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపాదన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత గత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఇలా ఉంటే తెరాస ప్రభుత్వంలో ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ చీఫ్ విప్ గా చేరాక, ఆయన చొరవ కృషి, కృత నిశ్చయం ఫలితంగా, పర్యాటక శోభను సంతరింప చేయాలనే తపన కారణంగా, 2018 జనవరి ఆరవ తేదీన నాటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ల చేతుల మీదుగా రెండు బోట్లను ప్రారంభించారు. 50 సీట్ల కెపాసిటీతో "శాతకర్ణి", 25 సీట్లు కెపాసిటీ గల "పులోమావి" తో పాటు 4 సీటర్ల స్పీడ్ బోట్ ను ప్రారంభించారు. మంత్రిగా కొప్పుల ఈశ్వర్ హరిత హొటల్ ఏర్పాటు, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు చేపట్టడానికి కృషి చేశారు. మారిన ప్రభుత్వం, ప్రస్తుత రాష్ట్ర విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేయూతను అందించి, పర్యాటక సంబంధంగా ఎంతో చేయాల్సి ఉంది. రాష్ట్ర చరిత్రతో విడదీయ రాని సహస్రాబ్దుల సంబంధాన్ని కలిగిన అపు రూప చారిత్రక బంధాన్ని తత్సంబంధ ఆధారాలను పరిరక్షించి, గోదావరి వద్ద రక్షణ గోడ నిర్మించి, కోటిలింగాల ఉనికిని కరుమరుగు కాకుండా ఉండ గలందులకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉన్నాయి.



# బౌద్ధస్తూపం స్థానంలో బుద్ధ విగ్రహం?

ధర్మపురి నియోజక వర్గంలోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, రెండు దశాబ్దాల క్రితం ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకునికాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం "నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు", స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్ట మౌతుంది.



ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. ఇటీవలి కాలంలో బౌద్ధ స్తూపం స్థానంలో బుద్ధ విగ్రహం ఏర్పాటుకై తాజా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిర్ణయం గైకొన్నారు. వెల్గటూర్ మండలం కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారిని ఆనుకొని ఉన్న పాషిగామ బౌద్ధ స్తూపం స్థానంలో సుమారు ఎకరం విస్తీర్ణంలో ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేసేందుకు గత మంత్రి వర్యులు కొప్పుల చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న బౌద్ధ స్తూపం ఉన్న స్థలాన్ని స్థానిక నాయకులు అధికారులతో కలిసి స్థల పరిశీలన జరిపారు. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దం కాలంనాటి ఈ బౌద్ధ స్తూపం స్థానంలో 30 అడుగుల బుద్ధ విగ్రహం తోపాటు 25 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతోపాటు ఇక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఇదివరకే సమీక్షించారు. ఈ మేరకు ఢిల్లీలో ఈ విగ్రహాల తయారీ పూర్తయినట్లు ఆయన ప్రకటించారు. కాగా ఇక్కడ లభ్యమైన అవశేషాలతో ఇక్కడే పురావస్తు మ్యూజియం ఏర్పాటు చేసి ధ్యాన మందిరం ఇతర బౌద్ధ ప్రాధాన్యత ఉన్న నిర్మాణాలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరారు. ధర్మపురి, గూడెం గుట్ట, కోటిలింగాల ప్రాంతాల మధ్యలో ఉన్న ఈ చారిత్రక ప్రాంతంలో అభివృద్ధి చర్యలు చేపడితే పర్యాటక హబ్ లాగా ఏర్పడుతుందని స్థానికులు కోరారు. సాధ్యాసాధ్యాలను బట్టి పూర్తిస్థాయిలో తగిన చర్యలు తీసుకుంటామని నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకున్న సంతరించుకున్న బౌద్ధ స్తూపం ఉన్న స్థలంలో బుద్ధ విగ్రహం ఏర్పాటు, మ్యూజియం విషయంలో ప్రస్తుత ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని ఈ ప్రాంత ప్రాచీనత్వ ప్రాధాన్యతను భావి తరాల ప్రజలు మరిచి పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వెంకటాపూర్ కె గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం







**నిజాంపేట,ఏప్రిల్17(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటపూర్ కె గ్రామంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అసైన్డ్ రాష్ట్ర భూసమితి ప్రెసిడెంట్ బైండ్ల నందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైద్యం కోసం సిద్దిపేట కామారెడ్డి, హైదరాబాద్ వెళ్లే పరిస్థితి నెలకొందని,ప్రజల కోసం ప్రజల సౌకర్యార్థం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ వైద్య శిబిరానికి కృషి చేసిన బైండ్ల నందు,ను అభినందించారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 200 మంది గ్రామ ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశామన్నారు. అవసరమైన వారికి 60 మందికి పైగా చెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి సంబంధిత శరీర సంబంధ వ్యాధులకు గాను ఉచితంగాను ఆపరేషన్ చేయించడానికి మల్లారెడ్డి హాస్పిటల్ వారు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.ఈ వైద్య శివరంలో పాల్గొన్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసెక్రెటరీ ప్రేమ,మల్లారెడ్డి హాస్పిటల్ బృందం డాక్టర్ పుజీత,మనీష,దుర్గా శృతి,హరిఓం స్టాఫ్ సోని,గ్రాయత్రి,ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి.మహమ్మద్,హరి కృష్ణ, గట్టు ప్రశాంత్,మాజీ ఎంపిటిసి సిద్ధ రాములు సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి సోమన్న మహిపాల్ స్వామి,రాజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ కాస కైలాస్ నర్సింలు,పోశయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం





**కళ్యాణపురిలో సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాట్లు..**
**ఉప్పల్ తహసిల్దార్ టి.వాణి రెడ్డి .**

**ఉప్పల్,ఏప్రిల్ 17 (సూర్యరేఖ)** ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ తహసిల్దార్ టి.వాణిరెడ్డి పేర్కొన్నారు గురువారం ఉప్పల్ తహసిల్దార్ టి,వాణిరెడ్డి డిప్యూటీ తహసిల్దార్ సునీల్ కుమార్,ల ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్.ఐ సామ్సన్ పాల్, జూనియర్ అసిస్టెంట్లు ఎం, అలివేలు వెంకన్న, రెవెన్యూ అధికారులు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్, కళ్యాణపురి సీతారామ కాలనీలోని సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది. ఉప్పల్ మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు రెవెన్యూ నడుం బిగించింది. బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. భూములను ఎవరు ఆక్రమించిన ఆక్రమించేందుకు ప్రయత్నించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. వైప్రభుత్వ భూమిని కబ్జా చేసి విక్రయానికి పాల్పడ్డ నిర్మాణాలు చేసిన ఊరుకునే ప్రసక్తే లేదని,అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీలో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలి






**అధునాతన సౌకర్యాలతో నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలి..**
**పదేండ్ల పాలనలో పట్టించుకోకపోయే..**
**కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజల సమస్యలకు పరిష్కారం సూపాలే..**

**రామాయంపేట,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** సుమారు 39 ఏండ్ల కింద లైబ్రరీ ఏర్పాటు చేసింద్రు. ప్రస్తుత ఈ ప్రాంత జనాభా సుమారు ఒక లక్ష మంది కి పైగా ఉంటుంది.60 గ్రామాల ప్రజలు ఇక్కడకి విద్య వైద్యం,ప్రభుత్వ కార్యాలయల పనుల కోసం ఇక్కడకు రావటం జరుగుతుంది. గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసినట్టయితే రామాయంపేట మండల ప్రధాన కేంద్రంగా ఉండే లైబ్రరీకి చుట్టు పక్కన ఉన్న మండలాల నుండి నిరుద్యోగ యువతి యువకులు ప్రభుత్వ ఉపాధ్యాయులు స్కూల్, కళాశాలల విద్యార్థులు లకు ఉపయోగం ఉంటుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే పోటి పరీక్షలకు ప్రయత్నించే నిరుద్యోగ యువతి యువకులకు ఇక్కడ పోటీ పరీక్షలకు సిద్ధం అవటానికి అవకాశం ఉంది.ప్రస్తుతం లైబ్రరీలో ఎలాంటి వసతులు లేవు.చదువుకోడానికి కామారెడ్డి, మెదక్ వెళ్తున్నరు.గతంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ సుహాసినిరెడ్డి పర్యటించి నా పరిస్థితి అట్లాగే ఉంది.అధునాతన లైబ్రరీ ఏర్పాటు చేస్తే ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ పేద,మధ్య తరగతి యువతీ యువకుల కుటుంబాలకు మేలు జరుగుతుంది. జిల్లా కలెక్టర్, ప్రభుత్వం స్పందించాలని సమస్యను పరిష్కరించాలని స్థానిక నిరుద్యోగ యువకులు కోరుతున్నారు.

## లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్..





**బెల్లంపల్లి,ఏప్రిల్ 17 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం దబ్బగూడెం గ్రామంలో కళ్యాణి ఖని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ సంబంధిత భూమిర్వాసితులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పంపిణీ చేశారు.299 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పట్టాలు అందజేశారు.వచ్చే ఏడాది వరకు ఆర్ ఆర్ కాలనీలో వాటర్ ట్యాంక్,బడి,గుడి గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం,అన్నిరకాల వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.సింగరేణిలో భూములు కోల్పోయిన మిగత భూనిర్వాసితులను గుర్తించి పూర్తి స్థాయిలో సర్వే చేసి వారికి కూడా స్థలాలు కేటాంచాలని ఆర్డీవో హరికృష్ణ,మందమర్రి సింగరేణి జీఎం దేవేందర్, లకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశించారు.పట్టాల పంపిణీ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,ఏప్రిల్17(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పౌడాల నవీన్(19) గత రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తలకు నడుముకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,ఆయన సన్నిహితుల ద్వారా మృతుని తండ్రి మల్లేశం,కు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి నంద్యాల బాల్ రెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్,మాజీ ఎంపిటిసి కిష్టాగౌడ్, భాజ సత్తయ్య, కృష్ణ,ఆకుల తిరుమలయ్య,భాస్కర్, సంగెపు స్వామి,యాదగిరి, పరశయ్య రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా బచ్చురాజు పల్లి దామర చెరువు



**నిజాంపేట,ఏప్రిల్17(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో దామర చెరువు వేసవి కాలంలోనూ నిండుకుండలా మారడంతో గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.కొండపోచమ్మ కాలువ ద్వారా చెరువులోకి నీళ్లు రావడంతో చెరువు పూర్తిగా నిండింది. దీంతో ఎండాకాలంలోనూ వేసిన పంట ఎండిపోకుండా ఉన్నాయని రైతులు పేర్కొన్నారు. గ్రామానికి కాలువ ద్వారా నీళ్లు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క రైతు వ్యవసాయంపై మొగ్గు చూపడం వేసిన పంట కూడా మంచి లాభాలలో రావడం జరుగుతుందని,రైతన్నలు వారి సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు.

# సోనియా,రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి






## ఈడీ కార్యాలయం ముందు భారీ ధర్నా

### పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసు నమోదు చేశారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతల పై తప్పుడు కేసులు పెట్టి,రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా రాహుల్ గాంధీలపై అక్రమంగా ఈడి కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్‌లోని ఈడి కార్యాలయాన్ని ముట్టడించారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముట్టడికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేశారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు.బీసీ రిజర్వేషన్ల అమలు ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సోనియా గాంధీ,రాహుల్ గాంధీలపై ఈడి చార్జి సీట్





**మల్లాపూర్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా,మోదీ దిష్టిబొమ్మ దహనం..**

**ఉప్పల్,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** ఈడి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై చార్జి సీట్ ఫైల్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ బ్రిడ్జి వద్ద భారీ ధర్నా నిర్వహించి మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...మోడీ కక్షసధింపు రాజకీయం చేస్తున్నారని అన్నారు.10 సంవత్సరాలు మోడీ తెలంగాణకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు అవసరమైన చర్యలు





## కార్పొరేటర్ శాంతి సాయి జనశేఖర్

**ఉప్పల్,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** పటేల్ కుంట చెరువులో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని జోనల్ కమిషనర్ కు ప్రత్యేకంగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జనశేఖర్ విన్నవించారు.త్వరలో పటేల్ కుంట చెరువులో కూడా ఎఫ్ టిసి యంత్రం ద్వారా గుర్రపు డెక్క తొలగిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. గురువారం ఎంటమాలజీ సిబ్బందితో గుర్రపు డెక్కపై కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ దగ్గరుండి కెమికల్ స్ప్రే చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జనశేఖర్ ముత్యంరెడ్డి బాలరాజ్ రామచందర్ యూసుఫ్ బై మంగోల్ శివకుమార్, శ్రీనివాస్ నరసింహ ఎంటమాలాజీ సూపర్వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కూతురు వివాహానికి కేటీఆర్ ను ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 17 (సూర్యరేఖ)**ఈ నెల 20వ తేదీన తన కూతురు వివాహానికి రావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ని గురువారం బంజారా హిల్స్ లోని నందినగర్ లోని వారి నివాసంలో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## చలో వరంగల్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** బీఆర్ఎస్ రజతోత్సవ సభ 'చలో వరంగల్' పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రజోత్సవం వేడుకలకు నియోజవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.విద్యార్థినిలకు స్కూటీలు,మహిళలకు రూ. 2500,పెన్షన్ రూ.4 వేలు,రైతులకు రుణమాఫీ,అనేకమైన సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ మోసాలను ఎండకట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ,పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బత్తుల సుదర్శన్,పట్టణ కార్యదర్శి రేవల్లి విజయ్ కుమార్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**




**ఉప్పల్,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను తన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకమే కలిశారు.చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా వినతిపత్రం అందజేశారు.డివిజన్లోని చిల్కానగర్ యాదగిరి రేషన్ షాప్ వీధిలో స్ట్రాం వాటర్ డ్రైన్స్, సిసి రోడ్ల కొరకు,చిల్కానగర్ మరల మైసమ్మ ఆలయం మర్రిచెట్టు,బొడ్రాయి ప్రాంతంలో స్ట్రాం వాటర్ డ్రైన్,సిసి రోడ్ల కొరకు, సాయిరాంనగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ,ధర్మపురి కాలనీ,రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్,సిసి రోడ్లు,బీరప్ప గడ్డ,లక్ష్మీ నరసింహ టెంపుల్ ఆలయం లైబ్రరీ ఎదురుగా,రామాలయం వీధిలో పలు స్ట్రాం వాటర్ డ్రైన్,లకు,సిసి రోడ్లకు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం వెనకాల మున్సిపల్ మైదానం విషాతాత్ ఎన్క్లేవ్,హైకోర్టు కాలనీ,అజ్మత్ నగర్,ఆదర్శనగర్ గ్రౌండ్ చిల్కానగర్ గుట్ట పైన, బీరప్పగడ్డ ప్రాంతంలో ఓపెన్ జిమ్,లు ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

# సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం..






**పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజక వర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పరమేశ్వ ర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జి. సౌజన్య రూ.32 వేలు, శ్రీలక్ష్మి రూ.24 వేలు, వీరయ్య రూ.45 వేలు,ఎస్.కె మదర్ భాష,రూ. 60 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజాజ్ జగన్నాథ్ గౌడ్,ఆకిటి ఆగం రెడ్డి,తుమ్మల దేవిరెడ్డి, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,బకరం అరుణ్ ఢిల్లీ రాజశేఖర్ రెడ్డి సత్యనారాయణ ముదిరాజ్, నక్క మల్లి గౌడ్ కుమార్ ప్రశాంత్,రంగుల శేఖర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం





**ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఏప్రిల్ 17 (సూర్యరేఖ)** కాప్రా డివిజన్ లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలు, గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు,ధర్మకర్తలుగా పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి,గుడి సత్యనారాయణ,ఉప్పల వినోద్ కుమార్,ఊర్ల శ్రీధర్ రెడ్డి,బాపది నరేందర్ గౌడ్, లు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ నేపథ్యంలో దేవాలయం కమిటీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ. కృష్ణమాచారి,ఇన్స్పెక్టర్ ప్రణీత్ కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి డివిజన్ అధ్యక్షులు నాగ శేషు,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పావని రెడ్డి,అంజిరెడ్డి రాఘవరెడ్డి,కాశెట్టి ప్రసాద్,పెద్ది నాగరాజ్ పెద్ది శ్రీనివాస్ నాగరాజు భూపాల్ రెడ్డి, అజీజ్ పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భూభారతి అవగాహన సదస్సు..








**పరిగి,ఏప్రిల్ 17 (సూర్యరేఖ)** రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి పథకం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టిన సందర్భంలో నారాయణపేట్ జిల్లా మద్దూరు మండలంలో భూభారతి అవగాహన సదస్సులో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం పరిగి నియోజకవర్గంలోని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రమ్మోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి మరమత్తులు నిమిత్తం రూ.40 లక్షల వ్యయాన్ని మంజూరు చేయడం జరిగింది.అనంతరం పరిగి తాహసిల్దార్ కార్యాలయన్ని పర్యావేక్షించి పరిగి నియోజకవర్గంలో ని పూడూరు మండలంలో ఏర్పాటుచేసిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగలిటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. రైతులు,భూ సములని ఉద్దేశించి మాన ఇందిరమ్మ ప్రభుత్వంలో భూభారతి చట్టం 2025 తీసుకురావడం జరిగిందని,గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిని రద్దుచేసి అదే స్థానంలో భూభారతి 2025 తీసుకురావడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం ధరణి పేరుమీద 18 లక్షల ఎకరాలను పార్ట్ బి పేరుతో ప్రజలు,రైతులను మోసం చేసిందని రాత్రికి రాత్రే వేల ఎకరాలు గత పాలకుల కబంధ హస్తాల్లో చిక్కుకపోయిందని,అక్రమంగా కబ్జా చేసిన భూములన్ని ఈ భారతి ద్వారా వెన్నకి తీసుకుంటామని తెలిపారు అదేవిధంగా గతంలో సదా బౌ నామ పేరు మీదగా ఉన్నటువంటి తొమ్మిది వేల లక్షలు ఎకరాల భూమిని ప్రజలకు పట్టా చేస్తానని గత ప్రభుత్వ మోసం చేసిందన్నారు.కానీ ఈ భూభారతితో ఆ సమస్యలను తీరుతాయని తెలిపారు. ఆర్ఎస్ఆర్ కలిగిన భూములకు సైతం యుద్ధ ప్రాతిపాతికన సమస్యలు తీరుస్తామని, రోజుకు రెండు మండలాల్లో కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఉంటుందని,ప్రజలందరూ తమ సమస్యలను సంబంధిత అధికార దృష్టికి తీసుకురావాలని తెలిపారు.జూన్ 2 తర్వాత అన్ని మండలలో ఈ భూభారతిని అమలు చేస్తామని ఆగస్టు 15 తారీఖు నాటికి భద్రతా,భరోసాగా అన్ని భూములకు భద్రత కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం ఎంత అద్భుతంగా ఉందో అదేవిధంగా భూభారతి పథకం కూడా అద్భుతంగా ఉంటుందని, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు శిథిలావస్థలో ఉన్న పరిగి తాహసిల్దార్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణ పనులు చేపట్టాల్సిందిగా తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,లు భూ భారతి కొత్త ఆర్ ఓఆర్ చట్టంలోని విధి విధానాలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,వివిధ మండలాల తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,మండల కార్యాలయ సిబ్బంది, ఉన్నతాధికారులు,రైతులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి డ్రెస్ కోడ్,రేషన్ వస్తువులు ఇవ్వాలి..

**బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన అధ్యక్షుడు రామగిరి మహేష్**



**బెల్లంపల్లి,ఏప్రిల్ 17 (సూర్యరేఖ)** మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామగిరి మహేష్,మున్సిపాలిటీ అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు.డ్రెస్ కోడ్,రేషన్ వస్తువులు అందజేయా లన్నారు.నాణ్యమైన పనిముట్లు ఇవ్వాలని కోరారు. కమిషనర్ అనుకూ లంగా స్పందించాలని తెలిపారు.అనంతరం కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ...రాజీవ్ యువ వికాసానికి 2,148 దరఖాస్తులు,బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు 2,148 వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు.ఎస్సీ 804,ఎస్టీ 39,బీసీ 984,ఈబీసీ 80,మైనార్టీ 234,క్రిస్టియన్ 7 దరఖాస్తులు వచ్చిన ట్లు పేర్కొన్నారు.ఈనెల 14 వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. కార్పొరేషన్ల ప్రకారం ఎంపిక ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు.

## రేపు భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమం..



**రామాయంపేట,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సు శుక్రవారం రైతు వేదిక నందు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ రజనికుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి ఫోల్డర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిందన్నారు.అందులో భాగంగా ప్రభుత్వం నూతనంగా ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.రైతుల భూమి హక్కుల భద్రత, సత్వర పరిష్కారం,రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రాత్మక మార్పు తీసుకురావడం ఈ భూ భారతి కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి కార్యక్రమంలో మండలంలోని రైతులు ఏవైనా భూ సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మండలంలోని రైతులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## ప్రభుత్వాలు మారిన మారని దుస్థితి..







**శివంపేట,ఏప్రిల్ 17 (సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని చెరువు కట్ట పైన రోడ్డు గుంతల మాయంగా మారింది.దాదాపుగా ఐదు నుంచి పది సంవత్సరాలుగా రోడ్డు దుస్థితి ఇలానే ఉంది.ఈ రోడ్డు దాదాపుగా 5 నుంచి 10 గ్రామాలకు అనుసంధానంగా ఉండే రోడ్డు అనునిత్యం ప్రజల రాకపోకలు ఉంటాయి.ఈ రోడ్డు జిల్లా కేంద్రమైన మెదక్ వెళ్లడానికి కూడా అనుసంధానంగా ఉంటుంది.రాత్రి సమయంలో వానాలపై వెళ్లిన ప్రమాదాలు జరిగిన సంఘటన చాలా ఉన్నాయి. రోడ్డు పూర్తిగా ధ్వంసమై మట్టి పేరుకుపోయి, వాహనదారులు చాలా ఇబ్బంది పడి గాయాలైన సంఘటన చాలా జరిగాయి.మండల కేంద్రంలోని పరిస్థితి ఇలా ఉంటే గ్రామాలలో తీవ్రంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.ప్రభుత్వాలు మారిన ఎవరు పట్టించుకోవడం లేదు. శివ్వంపేట చెరువు కట్ట పరిస్థితి...వచ్చే వర్షాకాలంలో వర్షాలకు పరిస్థితి ఇంకా తీవ్రంగా మారి ప్రమాదాలకు అవకాశం ఉంది.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజా పాలన ప్రభుత్వం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించి ప్రజలు కోరుతున్నారు.

# యజమానులు పేర్లు మున్సిపల్ రికార్డులో సరి చెయ్యాలి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) నాయకులు**



**మందమర్రి,ఏప్రిల్ 17(సూర్యరేఖ)** మున్సిపల్ రికార్డుల్లో పేర్లు తప్పుగా నమోదు కావడంతో ఆస్తిపన్ను చెల్లిస్తున్న పట్టణంలోని ఇంటి యజమానుల వివరాలు రసీదులలో తప్పులు దొర్లుతున్నాయని,వాటిని సరిచేసి ఇంటి యజమానుల ఇబ్బందులను తొలగించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి కోరారు.ఈ మేరకు గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల ఆస్తిపన్ను చెల్లించిన పిదప ఇచ్చే రసీదు చిట్టీలలో ఇంటి యజమానుల పేర్లు, ఇంటి పేర్లు తప్పులుగా నమోదు అవుతున్నాయని, తద్వార ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో రాతపూర్వకంగా ఇచ్చిన చిట్టీలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉండేవని,ఆన్ లైన్ చిట్టీలలో వివరాలు తప్పులుగా నమోదు అవుతున్నాయని అన్నారు.వెంటనే అదికారులు స్పందించి ఆన్ లైన్ ఆస్థి పన్ను చిట్టీలలో తప్పులు లేకుండా సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలో గతంలో నివాసమున్న సింగరేణి కార్మికులు పదవీ విరమణ పొందిన వారు వారి ఆస్తులను అమ్ముకొని తమ స్వగ్రామాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి,అట్టి భూమిని కొనుగోలు చేసిన వారి పేర్లను మున్సిపల్ రికార్డులో నమోదు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్పిఐ(ఎ) జిల్లా ఇంఛార్జి పులిపాక శ్రీనివాస్,ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్,నాయకులు బొంగోని మైసయ్య తుమ్మ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారిపై దాడి చేసిన ఇద్దరికి జైలు శిక్ష







**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 17 (సూర్య రేఖ) :** ఫారెస్ట్ అధికారిపై దాడి చేసిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు.వివరాల ప్రకారం. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ టైగర్ జోన్ ప్రాంతమైన భర్తపేట వాగులో నుంచి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న కవ్వాల్ గ్రామానికి చెందిన ఎండీ ఎజాజుద్దీన్,బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మంచిర్యాల జిల్లా ఫోరం అధ్యక్షుడు ఎండి రియాజుద్దీన్ పై కేసు నమోదు చేసి లక్షటిపేట్ న్యాయస్థానం ముందు హాజరు పరిచారు.దీంతో న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు వారిని 14 రోజుల రిమాండ్ పై లక్షెటిపేట జైలుకు పంపించినట్టు జన్నారం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజవర్ధన్ తెలిపారు.ఈ నెల 4 వ తేదీన కవ్వాల్ టైగర్ జోన్ ప్రాంతమైన భర్తనపేట వాగులో నుండి కొంతమంది దుండగులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారన్న సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భర్తన్పేట బీట్ లో బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న రుబీనా తలాత్ అక్కడకు చేరుకొని ఆక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న కవ్వాల గ్రామానికి చెందిన వాహనాన్ని అడ్డుకొని అటవీ శాఖ రేంజ్ కార్యాలయానికి తరలించడానికి ప్రయత్నించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న లేడీఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రుబీనా తలాత్ పై నా నా బూతులు తిడుతూ, ఆమెపై దాడి చేయడమే కాకుండా ఎజాజద్దీన్, అతని సోదరుడు మాజీ ఎంపిటిసి రియాజుద్దీన్ ఇద్దరు కలిసి బీట్ ఆఫీసర్ భర్త అయిన అఫ్రోజ్ పై దాడి చేసి క్రింద పడగొట్టి కాళ్లతో కొట్టడంతో బీట్ ఆఫీసర్ భర్త తీవ్ర గాయాల పాలయ్యారు. అతనితోపాటు బీట్ ఆఫీసర్ కు గాయాలయ్యాయి.అక్కడ జరుగుతున్న తతంగాన్ని వీడియో తీస్తున్న అఫ్రూవజ్ పై దాడి చేయడం కాకుండా అతని చరవాణి పగలగొట్టినట్టు వారు తెలిపారు.ఈ విషయమై బీట్ ఆఫీసర్ రుబీనా తలాత్ స్థానిక జన్నారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ జరిపి విధులకు ఆటంకం కలిగించిన కవ్వాల గ్రామానికి చెందిన ఎజాజుద్దీన్, మాజీ ఎంపీటీసీ పోరం అధ్యక్షుడు రియాజుద్దీన్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో అట్టహాసంగా స్నాతకోత్సవ దినోత్సవం




**మంచిర్యాల టౌన్,ఏప్రిల్17(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్) దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు.స్థానిక బైపాస్ రోడ్ లో అల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో,గోదావరి రోడ్ లో గల అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో గురువారం నిర్వహించిన యూకేజీ విద్యార్థులకు పట్టాల ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు పలు విషయాల పట్ల సంపూర్ణంగా అవగాహన కల్పించాలని అన్నారు.వాటిలో పట్టు సాధించడానికి వివిధ రకాల కార్యక్రమాలను వినోదాత్మకంగా జ్ఞానం పెంచే విధంగా నిర్వహించాలని అన్నారు.వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి చేయాలని కోరారు.తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.పిల్లలకు కావాలసిన వనరులను కల్పించి,ఉత్తమంగా తీర్చిదిద్దడమే కాకుండా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ వారికి అన్ని వేళల్లో సహకారం అందించాలని కోరారు.పిల్లలు ముందంజలో నిలబడేదందుకు సహకరించి,సమాజ అభివృద్ధికి బాసటగా ఉండాలని సూచించారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు పోటితత్వాన్ని పెంపొందించాలని అన్నారు.తద్వారా వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు.పాఠశాల ప్రణాళికలో భాగంగా ప్రతి సంవత్సరం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం ఒక గొప్ప ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ప్రతి సంవత్సరం రెట్టింపు ఉత్సాహంతో మా విద్యాసంస్థల్లో అవలంబించడం మా విద్యా విధానానికి నిదర్శనం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు.యూకేజీ విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ పట్టాలు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో బ్రాంచిల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పొలంలో వరి బాగా ఆరిన తర్వాత మాత్రమే కోతలు చేపట్టాలి..

**వ్యవసాయ అధికారులు**



**మందమర్రి,ఏప్రిల్ 17(సూర్యరేఖ)**రైతులు వరి పొలంలో వరి బాగా ఆరిన తర్వాత మాత్రమే కోతలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు.మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలోనీ వరి కొనుగోలు కేంద్రాన్ని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ గురువారం సందర్శించి మండలంలోని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వరి ఆకులు పూర్తి స్థాయి పసుపు,ఎరుపు రంగు రంగులోకి మారినప్పుడు బాగా ఆరినట్లు గుర్తించి కోతలు చేపట్టాలని సూచించారు.వరి కోతల సమయంలో గింజల్లో తేమ శాతం 14 నుంచి 17 శాతం ఉండే విదంగా చూసుకోవాలని,హార్వెస్టర్ ఫ్యాన్ బ్లోయర్ వేగం 18 నుంచి 20 ఉంచినట్లైతే తాలు,తప్ప,పొల్లు లేని నాణ్యమైన ధాన్యాన్ని పొందవచ్చని అప్పుడు మాత్రమే ప్రభుత్వం నిర్ణయించిన పూర్తి మద్దతు ధర లభిస్తుందన్నారు.వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చే ముందు ప్రతి రైతు ఏఈఓ వద్ద పంట సాగు వివరాలను పోల్చి చూసుకోవాలని సరిపడా వివరాలు కొనుగోలు కేంద్రం వద్ద అందచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు,రైతులు ఫిరోజ్,ఎగుడ రాయమల్లు, లింగారెడ్డి,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట ఎస్ఐ ని సన్మానించిన గౌడ కులస్తులు




**నిజాంపేట,ఏప్రిల్17(సూర్యరేఖ)** మండల నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన బండి.రాజేష్,ను నిజాంపేట మండల గౌడ కులస్తులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గౌడ కులస్తులు గ్రామాలలో స్వచ్ఛమైన ఈతకల్లు నందించాలన్నారు. వృత్తి పరంగా ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ వారిని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ కులస్తులు మాజీ ఎంపీటీసీ కిష్టా గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,ఎల్లా గౌడ్,అంజా గౌడ్,తాజా మాజీ ఉపసత్యనారాయణ గౌడ్,గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకోవాలీ..

**5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నవారికి అదనపు చార్జీలు తీసుకోకుండా ఫ్రీగా డెలివరీ చేయాలి..**

**ఎంసిపిఐయు నాయకులు**



**బెల్లంపల్లి,ఏప్రిల్ 17 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల అధికారికి బెల్లంపల్లి పట్టణంలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారిపైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ... బెల్లంపల్లిలో కొన్ని రోజుల నుండి అరవింద గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు రూ.3 అదనంగా తీసుకుంటున్నారని,రూ 877 ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.880 తీసుకొని చిల్లర డబ్బులు మూడు రూపాయలు ఇవ్వటం లేదని ఆరోపించారు. అదేవిధంగా ఇన్స్పెక్షన్ చేయకుండా గ్యాస్ పైపు,రెగ్యులేటర్ పేరిట రూ.200 లు అదనంగా తీసుకుంటున్నారని,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని వాపోయారు.అదేవిధంగా ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ ఫ్రీగా డెలివరీ చేయవలసి ఉండగా డెలివరీ చేయడం లేదని అన్నారు. చిల్లర రూ.3 లు ఇవ్వకపోవడం వల్ల నెలలో లక్షలు దోపిడీ చేస్తున్నారన్నారు.సంబంధిత అధికారులు స్పందించి బెల్లంపల్లిలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారి పైన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునవృతం కాకుండా చూడాలని అధికారులను కోరుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ డిడబ్ల్యు అఖిల భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మీ , తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19 న ధర్నాను విజయవంతం చేయాలి





**వేసవి ప్రారంభంలోనే మంచి నీళ్లకు కటకట..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్17(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీ పార్టీ తరపున కృషి చేయడం జరుగుతుందని నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని,పార్టీ తరపున నిరంతరం శ్రమిస్తూ బలోపేతానికి అందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాజేంద్రనగర్ సర్కిల్లోని ముఖ్య నాయకుల సమావేశాన్ని కాటేదాన్ పార్టీ ఆఫీసులో అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సర్కిల్ ప్రజలు పూర్తిగా వేసవికాలం రాకముందే మంచినీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు.వచ్చిన గంటసేపు కూడా లో ప్రెషర్ కారణంగా నీరు సరిగా రావడం లేదని,త్రాగడానికి నీరు లేక ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి తోడు అన్ని డివిజన్లో డ్రైనేజ్ సిస్టం సరిగ్గా లేక మురుగునీరు రోడ్లపైనే ప్రవహించి వచ్చిపోయే వారికి చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు. వేసవికాలం ప్రారంభ దశలోనే నీటి సమస్య తీవ్రంగా ఉంటే ఎండలు ముదిరాక పరిస్థితి ఎంత జఠిలంగా మారుతుందోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారని అవి కూడా తక్కువ ప్రెషర్ తో కేవలం 20 నిమిషాలు మాత్రమే రావడంతో నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆరోపించారు.కొన్ని ప్రదేశాల్లో డ్రైనేజీ లైన్లో వాటర్ లైన్ ఒకే దగ్గర ఉండటం వల్ల మురికి నీరు మంచి నీటిలో కలవడం వల్ల కలుషితమైన నీరు వస్తున్నాయన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రజల పక్షాన ఈ నెల 19 వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సర్కిల్ వాటర్ వర్క్స్ ఆఫీసు బుద్వేల్ దగ్గర ధర్నా చేయుటకు పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.ఈ ధర్నాను సర్కిల్లోని రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నార గూడెం మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి మొంద్ర కొము రయ్య జోగి రవి కాడెం సుధాకర్,అడికె రాజు డి.సత్య నారాయణ సోల్కర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి ఎన్.జగన్,రావుల భాస్కర్,రాచూరి రాజశేఖర్ అడికె జనార్ధన్, ఎస్.విజయ్ కుమార్ జీ.బాబు రావు, నిఖిల్, ఎస్.వెంకటేష్,చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి, లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి,వెంకటరమణ గుప్తా బొమ్మరాజు నరసింహ,మధుసూదన్ రెడ్డి ఎడ్లకాడి రవి రాపోలు భూపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మల్లేశ్వరి ఆత్మహత్యకు కారణమైన నిందితులను అరెస్టు చేయాలి

**నల్గొండ జిల్లాలో కుల వివక్షకు మరో ప్రాణం బలి**

**ఈ కుల మారణహోమం ఆగేదెన్నడు..?ఆపేదెప్పుడు..?**

**పరిగి,ఏప్రిల్17(సూర్య రేఖ)** నల్గొండ జిల్లాలో రెండు రోజుల క్రితం ప్రియుడు మోసం చేశాడని ఆత్మహత్య చేసుకున్న యువతికి న్యాయం చేయాలని బంగారు గళ్ళ వినోద్ కుమార్ అన్నారు.ఈ మేరకు వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని మంచన్ పల్లి ఆనంద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన యువతి హైదరాబాద్ లో గత ఏడు సంవత్సరాలుగా ఒక రెడ్డి కులానికి సంబంధించిన జాన్ రెడ్డి అనే వ్యక్తిని ప్రేమించి మోసపోయానని మొదట్లో తనను పెళ్లి చేసుకుంటానని,తర్వాత వారి కుటుంబీకుల ఒత్తిడితో తనది తక్కువ కులమని నన్ను పెళ్లి చేసుకోకుండా వేరే వారిని పెళ్లి చేసుకొని పరారీలో ఉన్నట్లు తెలిపారు. సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని చనిపోవడం బాధకరమన్నారు. దళితులపై ఇంకెన్నాళ్లీ దాడులని మండిపడ్డారు.మిర్యాలగూడ ప్రణయ్ సూర్యాపేట ఘటన కానిస్టేబుల్ నాగమణి




(ఇబ్రహీంపట్నం) వికారాబాద్ నాగరాజు,మంథని మధుకర్ చాలా మంది ఈ కులాంతర-మతాంతర వివాహాల్లో ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆత్మహత్యకు కారణమైన జాన్ రెడ్డి ఎక్కడున్నా పట్టుకొని చట్టం ప్రకారం శిక్షించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వాలు,పోలీసు వ్యవస్థ నిమ్మకునీరెత్తిన్నట్టు ఉంటే గ్రామస్థాయి నుండి మండల జిల్లా,రాష్ట్ర స్థాయి వరకు ఎస్సీ ఎస్టీ,బీసీ,మైనార్టీ వివిధ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ కార్యకర్తలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ


**నిరాశలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**

**అందోల్,ఏప్రిల్17(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని సీనియర్ యువనాయకుడు రఫిక్ మియా అన్నారు.మండలంలో నడుస్తున్న ఏకపక్ష రాజకీయంతో చాలా మంది కార్యకర్తలు నిరాశలో వున్నారని,కార్యకర్తలకు కష్టమొచ్చి ఏదైన చెప్పుకుందామంటే ఒక్క పెద్ద లీడర్ కూడా దిక్కులేని పరిస్థితి సంవత్సరాల నుండి కష్టపడ్డ కార్యకర్తలు జెండాపట్టుకొని ఎన్నో కేసులు బిఆర్ఎస్ హయాంలో చేసిన అన్నింటికి నిలబడి దామోదర్ గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామాన ప్రచారాలు చేసి రాత్రి పగలు కష్ట పడ్డ కార్యకర్తలకు మండలంలో పెద్ద దిక్కులేదన్నారు. ఉన్నా కొంతమంది పెద్ద బడా నాయకులు వాలా బంధువులకు గ్రామాలలో పెత్తనం ఇస్తూ ఒక్కపుడు పార్టీ కండువా వేసుకొని ఒక సీనియర్ పత్రిక విలేకరి ఇపుడు గ్రూపులలో ఫొటోలు బ్యానర్లలో ఫొటోలు ఎక్కడ చూసిన వాళ్ల ఫొటోలు చూసి సార్ ఓటమికి పనీ చేసిన వారికీ కాంగ్రెస్ పార్టీ ఒక బడా లీడర్ మద్దతు ఇవ్వటంతో కార్యకర్తల ఆవేశం కట్టలు తెంచుకుంటుందన్నారు. ఏవైనా గ్రామాలలో సీసీ రోడ్లు వచ్చిన మట్టి రోడ్లు వచ్చిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవటం అధికారులకు ఫలానా వాళ్లు వస్తే పట్టించుకోకుండా మేము చెప్పేవరకు ఏ పనీ చేయొద్దని అని ఆదేశాలు జారీ చేయటంతో కార్యకర్తలు చాలా మంది హైదరాబాద్ హోటల్ లలో,కిరాణా షాపులలో రోడ్లమీద కూలి పనీ చేస్కుంటూ దిక్కు తోచని పరిస్థితుల్లో ఎవరికి చెప్పుకోలేక ఉంటున్నారన్నారు.కార్యకర్తలు వున్నా కష్టాన్ని దామోదర్ దృష్టికి తీసుకువెళ్లి మండలంలో నడుస్తున్న రాజకీయ పరిస్థితిని వివరిస్తానని సీనియర్ యువనాయకుడు రఫిక్ మియా వివరించారు.



## బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**



**రాజేంద్రనగర్,ఏప్రిల్17(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ మరింత కృషి చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును నానక్ రామ్ గూడలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ...పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు.ప్రజల సమస్యల పట్ల నిబద్ధతతో, పట్టుదలతో పని చేయాలన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలన్నారు.మైలార్ దేవ్ పల్లి వంటి కీలక డివిజన్లలో పార్టీ కార్యకలాపాలు మరింత బలంగా కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు.ఇప్పటి పరిస్థితుల్లో పార్టీ మళ్లీ బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా ముందడుగు వేయాలని కొంపల్లి జగదీష్ వివరించారు.మాజీ మంత్రి హరీష్ రావు నుంచి మార్గదర్శనం పొందడం గర్వంగా భావిస్తున్నానని వివరించారు.ఆయన సూచనలు తమకు ప్రేరణగా నిలుస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో డి.వెంకటేష్,సంతోష్ శెట్టి,కృష్ణ ముదిరాజ్,సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన సందీప్ కుమార్,విశాల్





**శంషాబాద్,ఏప్రిల్17(సూర్యరేఖ)**శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మైలారం సందీప్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా మైలారం విశాల్ ఎన్నికయ్యారు. సభ్యులుగా ఎం.చందు,బ్యాగరి వినయ్,మైలారం పవన్ ఎం.రాజు జస్వంత్,నిఖిల్,హర్ష,అభిరామ్‌లు ఎన్నికయ్యారని చైతన్య యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైలారం జంగయ్య తెలిపారు. మహనీయుల బాటలో పయనిస్తున్న చైతన్య యూత్ అసోసియేషన్ అన్ని కార్యక్రమాలలో ముందుండి నానాజీపూర్ గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో తమ వంతు పాత్ర పోషిస్తామని తెలిపారు.తనపైన నమ్మకంతో పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్ సుధాకర్ యాదగిరి శ్రీరాములు రంగ స్వామి,సందీప్ కుమార్, ప్రభాకర్,దేవేందర్,మైలారం నవీన్ షాపురం అరవింద్ కుమార్, పాల్గొన్నారు.

## బెట్టింగ్ భూతానికి మరో యువకుడు బలి..అత్తాపూర్ లో ఎంటెక్ విద్యార్థి ఆత్మహత్య..



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 17** బెట్టింగ్ భూతం మరో యువకుడు ప్రాణాలను బలి తీసుకుంది.క్రికెట్ బెట్టంగ్ లో డబ్బులు పోగోట్టుకున్న ఓ విద్యార్థి ఫ్యాన్ కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని అత్తాపూర్ లో జరిగింది. పవన్ కుమార్ అనే విద్యార్థి ఎంటెక్ చదువుతూ తన స్నేహితులతో కలిసి అత్తాపూర్ లో అద్దెకు ఉంటున్నాడు. ఐపీఎల్ సీజన్ కావడంతో క్రికెట్ బెట్టింగ్ లకు అలవాటు పడిన పవన్ కుమార్.. దాదాపు రూ.లక్ష రూపాయలు పోగోట్టుకున్నాడు దీంతో పాటు తన రాయల్ ఇన్ ఫీల్డ్ బండి,ఐఫోన్ పోగొట్టుకున్నాడు.మనస్థాపానికి గురైన ఆ విద్యార్థి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పవన్ తండ్రి పెద్ద నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికి మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్






**ప్రజా సమస్యలపై యుద్ధమే చేస్తున్నాం..**
**మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,ఏప్రిల్17(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారానికి మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంతో యుద్ధమే చేస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ప్రతి సమస్యను తెలుసుకుంటున్నట్లు వెల్లడించారు.గురువారం గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని లాలమ్మ గార్డెన్స్ రోడ్డు నెంబర్ 3 లో నిర్వహించారు. అందులో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ చొరవ చూపుతుందని వివరించారు. ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాలలో పాములు ఉన్నాయంటూ స్థానికులు భాయాందోళనకు గురువుతున్నారన్నారు.శ్రీరామ్ నగర్ వీధి నెంబర్ 4 సందర్శించడం మొదట్లోనే చెత్త గుట్టలుగా పేరుకుపోయినట్లు వెల్లడించారు. ఎప్పుడో కాలనీ మొదట్లో చిన్నపాటి పైప్ లైన్ డ్రైనేజి వేయడం జరిగిందని, ఆ డ్రైనేజీ లైన్ ప్రస్తుత తరుణంలో సరిపోవడం లేదని ఎన్నిసార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.డ్రైనేజీ పైప్ లైన్ మార్చకుండా పై పెచ్చు రోడ్డు వేయడం దురదృష్టమని వాపోయినట్లు తెలిపారు.ప్రధాన సమస్యల్లో భాగంగా వీధిదీపాలు సరిగా వెలుగడం లేదని,ఒకవేళ బల్బులు మార్చినా వారం లోపే పాడవుతున్నాయని,పవర్ ఫ్లక్చ్యుయేషన్ తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి లోని విలువైన పరికరాలు దెబ్బ తింటున్నవని పలువురు ఫిర్యాదు చేయడం జరిగిందని,ఇంటి ముందు వివిధ రకాల కేబుల్ వైర్లతో ముడి పడి ఉన్నాయని,చెట్లు ట్రిమ్మింగ్ చేయనందున సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. మణికొండ మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చడానికి ఆస్తి పన్ను జిహెచ్ఎంసి కంటే రెండు, మూడింతలు పెంచడంపై ఉన్న శ్రద్ధ అధికారులకు ప్రజల బాగోగులపై లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.వీధికుక్కల సమస్య సమయపాలన లేని మంచినీటి సరఫరా,రోడ్డు నంబర్ 3 లో నీటి సరఫరాలో లీకేజీలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఎల్లమ్మ దేవాలయం సమీపంలో ఓ వైపు వైన్ షాపు మరోవైపు బార్ అండ్ రెస్టారెంట్,మధ్యలో హెూటల్‌కు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు బుద్ధోలు బాబు,మాల్యాద్రి నాయుడు ఉపేందర్నాథ్ రెడ్డి సంఘం శ్రీకాంత్ హరియాలాల కిరణ్,భాను చందర్,బొడ్డు శ్రీధర్ రాజు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్దాం

**27న బస్తీలల్లో గులాబీ జెండా రెపరెపలాడాలి..**
**మాజీ కౌన్సిలర్,మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 18 (సూర్యరేఖ)** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన గాడి తప్పిందని,అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఏడాదిన్నర కాలంగా ప్రజలకు చేసిందేమీలేదని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకపడ్డారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ పండుగను ఈ నెల 27 వ తేదీన ఘనంగా జరుపుకుందామని అన్నారు.16 నెలల పాలనతోనే అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగిపోయారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజలపై పన్నుల భారం మాత్రం మోపుతున్నారని మండిపడ్డారు.హామీలు ఇవ్వకుండానే పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. హామీలు ఇచ్చి నెరవేర్చని సీఎం రేవంత్ రెడ్డిని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు.16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి చేష్టలు చూశాక ప్రజలందరూ మళ్లీ కేసీఆరే సీఎం కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్‌ను నమ్ముకున్నవారికి ఎప్పుడు మంచే జరుగుతుందన్నారు.ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఊరూరా బీఆర్ఎస్ జెండాలు ఎగరడం ఖాయమన్నారు.ఇంటి పండుగలా ఈ వేడుకలకు డివిజన్ ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.అందుకోసం ప్రత్యేక వాహనాలను పెట్టనున్నట్లు తెలిపారు.

# ఈడీ కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొన్న మంత్రి జూపల్లి




**హైదరాబాద్ :** హైదరాబాద్లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎదుట గన్ పార్క్ నుండి ఈడీ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించింది. ఈడీ కార్యాలయం వద్ద టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు, ఇతర కాంగ్రెస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చర్యలను నిరసిస్తూ ఈ ధర్నా చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ఈ కేసు రాజకీయ కక్షతో పెట్టినదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయందోళనలతో నేషనల్ హెరల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ తన చార్జిషీట్ లో చేర్చిందని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి బీజేపీ ఓర్వలేకపోతుం దని, రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీకి పుట్టగతులు ఉండవనే ఆందోళనతో... వారి ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ, ఐటీ లాంటి దర్యాప్తు సంస్థలతో గాంధీ కుటుంబాన్ని భయపెట్టాలనుకుంటే.. కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, మీ బెదిరింపులకు లొంగే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గాంధీ కుటుంబ ప్రతిష్టను మసకబార్చాలనుకుంటే బీజేపీ పార్టీకి పుట్టగతులు ఉండవని అన్నారు. రాజకీయ బెదిరింపుల కోసం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సుబేందు అధికారి, అజిత్ పవార్, హిమంత బిస్వాస్, అశోక్ చావాన్, ప్రఫుల్ పటేల్, ఇలా ఎందరో నేతలపై చేసిన ఈడీ విచారణలు ఎక్కడి వరకు వచ్చాయని? వారు బీజేపీ కండువా కప్పుకోగానే ఎందుకు నిలిచిపోయాయని నిలదీశారు.

## కక్ష సాధింపు చర్యలకు చూడలేకే అక్రమ కేసులు నమోదు

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేని మోడీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని కూడగట్టుకొని వెంటిలేషన్ పై సర్కారును కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

**మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్**



**కోరుట్ల :** కోరుట్ల మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ వస్తువులు వాడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హెచ్చరించారు.జిల్లా అదనపు కలెక్టర్,మున్సిపల్ ప్రత్యేక అధికారి బి.ఎస్ లత అదనపు అదేశాల మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ ఏ. మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు పట్టణం లోనీ టిఫిన్ సెంటర్లు,ఇతర వ్యాయపార సముదాయంలో దాడులు నిర్వహించి,అకస్మిక తనిఖీలు చేశారు.ఈ సంధర్భంగా వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని సుమారుగా 12 వేలు రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని సూచించారు.ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపార సముదాయాల్లో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. లేనిచో ఎస్ డబ్ల్యూ ఎం- -2019 చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, జగదీష్ మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

## బిజెపి అధికార బలంతో కాంగ్రెసును అణిచివేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదు

**జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల నిరసన**

**సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి**

కేంద్రంలో అధికారంలో ఉన్నామనని ఇకపై తామేఉంటామన్న బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులపై చార్జిషీట్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ కి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇస్టానుసారం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తన ఆధీనంలో ఉన్న ఈ డి, సి బి ఐ, ఎన్ ఐ ఏ వంటి జాతీయ దర్యాప్తు సంస్థలను తనకు ఊడిగం చేసే సంస్థలుగా మార్చుకుంటోందని మండిపడ్డారు. బిజెపి అనుసరిస్తున్న జాతీయ, ప్రజా వ్యతిరేక విధానాలను పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఇది అప్రజాస్వామికమని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బిజెపి నిజస్వరూపాన్ని బట్టబయలు చేసేలా పోరాటాలు చేస్తామన్నారు. ప్రజా చైతన్యంతో బిజెపిని గద్దె దించుతామని హెచ్చరించారు. పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నందుకు రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయించి ఆయనను పార్లమెంటు నుంచి బయటకు పంపేందుకు కుట్ర చేశారన్నారు. తాజాగా నేషనల్ హెరాల్డ్ ఆస్తులు జప్తు చేయడమే కాకుండా పార్టీ నేతలను కూడా జైల్లో పెట్టడానికి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్తో లింకు పెట్టి పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేయడం వెనుక బిజెపి అసలు రంగు బట్టబయలవుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన నేతలున్న కాంగ్రెస్ పార్టీని అక్రమ కేసులతో బెదిరించాలనుకోవడం బిజెపి మానుకోవాలన్నారు. లేని పక్షంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధమవుతుందన్నారు. దేశంలో మతతత్వ పోకడలతో అశాంతిని అబద్రతను సృష్టించి ప్రజలు ప్రశాంతంగా జీవించలేని పరిస్థితులు కల్పిస్తున్నారని విమర్శించారు
పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాభూపాల్ రెడ్డి మాట్లాడుతూ
అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మోడీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మతోన్మాద చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రజలను విభజించి పాలించడంలో బిజెపి, బ్రిటిష్ వారిని మించిపోతోందని ఆరోపించారు. ఇప్పటికే బిజెపికి వ్యతిరేకంగా యావత్ భారత ప్రజలు ఒక్కటవుతున్నారని త్వరలోనే ఆ పార్టీకి సరైన గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. కార్మిక, కర్షక, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కొత్త చట్టాలను తీసుకువచ్చి ప్రజాస్వామ్యంపై కొరడా ఝళిపించడానికి బిజెపి సిద్ధమవుతుందన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ జాతీయ నాయకుల పై కేసులు బనాయించడం జరుగుతోందన్నారు.
పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసిహులు మాట్లాడుతూ
బిజెపి ఒక్కటే కొనసాగాలన్నట్లుగా నియంతృత్వపు పోకడలకు పోతోందని ఆరోపించారు ప్రజాస్వామ్య దేశంలో. నియంతృత్వానికి తావు లేదన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను తప్పుడు కేసులతో బెదిరించడం, ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రలోభాలకు గురిచేసి తమ పార్టీ తీర్థం పుచ్చుకునేలా చేయడం, కూటమి పేరుతో ప్రాంతీయ పార్టీలను లోబరుచుకోవడం బిజెపికే సాధ్యమవుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ తలప దామోదర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు చెంగల్రాయలు, తలారి గోపి, నగర కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు తవన్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### 10 గ్రాముల గోల్డ్ ధర ఎంతో తెలిస్తే..



ఒకప్పుడు మనదేశంలో పది గ్రాముల బంగారం ధర 100 రూపాయలుండేది. ఇప్పుడు అదే పది గ్రాములు లక్షకు చేరుకుంటోంది. వంద నుంచి లక్ష దాకా సాగిన బంగారం జర్నీలో ఎన్నో మలుపులు. ప్రతీ మలుపూ ఆసక్తికరమే. మీరు నమ్మేరు నమ్మకపోయేరు.. 1959లో పది గ్రాములు పసిడి ఫస్ట్‌టైమ్ 100 రూపాయలను టచ్ చేసింది. 20 ఏళ్ల తర్వాత 1979లో అదే పదిగ్రాముల బంగారం ధర వెయ్యి రూపాయలైంది. అది కాస్తా 2007 నాటికి 10వేలు అయింది. ఇలా పదింతలు పెరగడానికి పట్టిన సమయం 28 ఏళ్లు. వెయ్యి నుంచి 10వేలు పెరగడానికి దాదాపు మూడు దశాబ్దాలు తీసుకున్న కనకం.. 40వేల రూపాయలు పెరగడానికి జస్ట్ నాలుగంటే నాలుగే ఏళ్లు తీసుకుంది. 2021లో తులం బంగారం 50వేలుంటే.. ఈ ఏడాది ఏకంగా 90వేలు దాటింది. గోల్డ్ రేట్ వంద నుంచి వెయ్యి రూపాయలు పెరగడానికి 20 ఏళ్లు పట్టింది. వెయ్యి నుంచి 10వేల రూపాయలకు పెరగడానికి ఏకంగా 28 ఏళ్లు తీసుకుంది. అదే తులం బంగారం 10వేల నుంచి 50వేల రూపాయలను టచ్ చేయడానికి జస్ట్ 14 ఏళ్లు మాత్రమే పట్టింది. జాగ్రత్తగా గమనిస్తే.. 10వేలు ఎప్పుడైతే దాటిందో అప్పటి నుంచి బంగారం పరుగులు మొదలయ్యాయి. ఈ 14 ఏళ్ల పీరియడ్‌లోనే.. ప్రపంచంలో అత్యంత విలువైన మెటల్‌గా ఉన్న ప్లాటినంను కూడా క్రాస్ చేసి.. దాన్ని తొక్కుకుంటూ పైకి ఎగబాగింది గోల్డ్. అప్పటి వరకు అత్యధిక ధర పలికి.. మెటల్స్‌లో రారాజుగా బతికిన ప్లాటినం.. బంగారం దూకుడును తట్టుకోలేకపోయింది. ఇక 50వేలు దాటిన తరువాత పట్టపగ్గాలేవ్. నాలుగేళ్లు తిరిగే సరికి.. 90వేలకు వెళ్లి కూర్చుంది. 2025లో ప్రస్తుతం 98 వేల మార్క్‌ను దాటేసింది. ఈ ఏడాది చివరికల్లా లక్ష దాటి.. ఏకంగా లక్షా పాతిక వేలకు చేరుతుందన్నది తాజా అంచనా.

### సూపర్ స్మార్ట్ ఫీచర్లు తెలిస్తే షాక్!



భారతదేశంలో స్కూటర్లకు మంచి డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో స్కూటర్ల వాడకాన్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ డిమాండ్‌కు అనుగుణంగా ఆటోమొబైల్ కంపెనీలు స్కూటర్లను లాంచ్ చేశాయి. దేశంలో స్కూటర్ల అమ్మకాల్లో అగ్రగామిగా ఉన్న హోండా తాజాగా తన డియో 2025 వెర్షన్ లాంచ్ చేసింది. హోండా మోటార్ సైకిల్ & స్కూటర్ ఇండియా 2025 డియోను ఇటీవల భారత మార్కెట్లో విడుదల చేసింది. అప్‌డేటెడ్ డియో స్కూటర్ కాస్మెటిక్ మార్పులు, ఓబీడీ2-కంప్లైంట్ ఇంజిన్, కొత్త ఫీచర్లతో వస్తుంది. 2025 హోండా డియో రెండు వేరియంట్లలో అమ్ముతున్నారు. డీఎల్ఎక్స్, హెచ్-స్మార్ట్ పేరుతో రిలీజ్ చేసే అప్‌డేటెడ్ స్కూటర్ల ధర రూ.96,749,రూ.1,02,144గా ఉంటుంది. 2025 హోండా డియో ఇప్పుడు కొత్త 4.2 అంగుళాల టీఎఫ్‌టీ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్‌తో వస్తుంది. తాజా అప్‌డేటెలో మైలేజ్ ఇండికేటర్లు, ట్రిప్ మీటర్, ఎకో ఇండికేటర్, పరిధి వివరాలను చూడవచ్చు. నావిగేషన్, కాల్/మెసేజ్ అలర్ట్ వంటి ఫంక్షన్లను ఎనేబుల్ చేసే హోండా రోడ్ సింక్ యాప్ సపోర్ట్ కూడా ఉంది. ముఖ్యంగా రైడర్లు ప్రయాణంలో ఉన్నప్పుడు కనెక్ట్ అయి ఉండటానికి వీలు కల్పిస్తుంది. మొబైల్ పరికరాలను ఛార్జ్ చేయడానికి స్మార్ట్ కీ, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ కూడా ఉన్నాయి. 2025 హోండా డియో ఐదు రంగుల ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. మ్యాట్ మార్వెల్ బ్లూ మెటాలిక్, పెర్ల్ డీప్ గ్రౌండ్ గ్రే, పెర్ల్ స్పోర్ట్స్ ఎల్లో, పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, ఇంపీరియల్ రెడ్ కలర్స్‌లో అందుబాటులో ఉంటుంది. 2025 హోండా డియో 123.92 సీసీ, సింగిల్-సిలిండర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది ఎయిర్-కూల్డ్, ఫ్యూయల్- ఇంజెక్టెడ్ 8.19 బీహెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది.

# భారత్‌లో స్కోడా కోడియాక్ నయా వెర్షన్ లాంచ్



భారతదేశంలో ప్రీమియం కార్లకు పెట్టింది పేరైన స్కోడా కంపెనీ తన కోడియాక్ కారు 2025 వెర్షన్‌లో భారత మార్కెట్‌లో లాంచ్ చేసింది. వినియోగదారులకు ఆకట్టుకోవడానికి సూపర్ ఫీచర్లతో ఈ కారును లాంచ్ చేయడంతో ఈ కారు ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న టయోటా ఫార్చ్యూనర్, ఎంజీ గ్లోస్టర్ కార్లకు గట్టి పోటీనిస్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. స్కోడా ఆటో ఇండియా తన సెకండ్ జెనరేషన్ 2025 స్కోడా కోడియాక్‌ను భారత మార్కెట్లో కస్టమర్ల కోసం విడుదల చేసింది. ఏడు రంగుల ఎంపికల్లో లాంచ్ చేసిన ఈ ఎస్‌యూవీను కంపెనీ రెండు వేరియంట్స్‌లో లాంచ్ చేసింది. స్పోర్ట్‌లైన్, ఎల్ అండ్ కే వెర్షన్స్‌లో లేటెస్ట్ అధునాతన లక్షణాలతో వస్తుంది. ముఖ్యంగా డిజైన్ విషయం గురించి మాట్లాడితే నూతన బంపర్లు, ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, 18 అంగుళాల అల్లాయ్ వీల్స్, సీ షేప్డ్ ఎల్ఈడీ టెయిల్ లైట్లు, రూఫ్ రెయిల్‌లు వంటి మార్పులు స్కోడా కోడియాక్‌లో కనిపిస్తున్నాయి. ఈ ఫీచర్ల కారణంగా ఈ కారు లుక్ ప్రీమియంగా ఉంటుంది. ముఖ్యంగా స్కోడా 2025 వెర్షన్‌లో సైడ్ ప్రొఫైల్‌లో క్యారెక్టర్ లైన్లు లేకపోవడం వల్ల ఈ ఎస్‌యూవీ చాలా పొడవుగా కనిపిస్తుంది. ఈ కారు పొడవు దాదాపు 15 అడుగుల 7 అంగుళాలు. ఈ వెనుక భాగంలో కనెక్ట్ చేసిన ఎల్ఈడీ టెయిల్ లాంప్‌లు ఉండడం వల్ల ఈ కారుకు మంచి ప్రీమియం లుక్ వస్తుంది. అలాగా కోడియాక్ ఇంటీరియర్ విషయానికి వస్తే సాఫ్ట్ టచ్ మెటీరియల్‌తో ఆకట్టుకుంటుంది. ఈ కారులో మసాజ్, యాంబియంట్ లైటింగ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, కార్ ప్లే వరకు అనేక అధునాతన ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా మొబైల్ చార్జింగ్ కోసం సీట్ల వద్ద ప్రత్యేకంగా సీ-టైప్ ఛార్జింగ్ పోర్ట్‌లు అందుబాటులో ఉన్నాయి. స్కోడా కోడియాక్ కారులో 12.9-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10 అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, త్రీ జోన్ క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్, పనోరమిక్ సన్‌రూఫ్, ముందు సీట్లలో హీటింగ్, వెంటిలేషన్ సిస్టమ్, మసాజ్ ఫంక్షన్, స్లైడింగ్, రిక్లైనింగ్ సీటు, సబ్‌వూఫర్‌తో ప్రీమియం 13 స్పీకర్ ఆడియో సిస్టమ్ వంటి తాజా ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. స్కోడా కోడియాక్ కారును డిజైన్ చేసేటప్పుడు కస్టమర్ల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ ఎస్‌యూవీలో 9 ఎయిర్‌బ్యాగ్‌లతో పాటు 360 డిగ్రీల వ్యూ కెమెరా, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, యాంటీ-బ్రేకింగ్ సిస్టమ్, ఈబీడీ, హిల్ స్టార్ట్ అసిస్ట్, హిల్ డీసెంట్ కంట్రోల్ వంటి భద్రతా లక్షణాలు ఆకట్టుకుంటాయి. స్కోడా కోడియాక్ 2025 వెర్షన్‌లో 2.0 లీటర్ నాలుగు సిలిండర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో, 7 స్పీడ్ డీసీటీ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది. ఈ శక్తివంతమైన ఇంజిన్ 201 బీహెచ్‌పీ శక్తిని మరియు 320 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు స్పోర్ట్‌లైన్ వేరియంట్ ధరను రూ.46 లక్షల 89 వేలు (ఎక్స్-షోరూమ్) గా నిర్ణయించారు. అలాగే ఎల్ అండ్ కే వేరియంట్‌ను కొనుగోలు చేస్తే మీరు రూ. 48 లక్షల 69 వేలు (ఎక్స్-షోరూమ్) ఖర్చు చేయాల్సి ఉంటుంది. స్కోడా కంపెనీ నుంచి అప్‌డేటెడ్ కోడియాక్ రిలీజ్ చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న టయోటా ఫార్చ్యూనర్, ఎంజీ గ్లోస్టర్ వంటి వాహనాలకు గట్టి పోటీని ఇస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## పెళ్లి అయినవారి దగ్గర ఎంత బంగారం ఉంచుకోవచ్చు?



భారతీయులకు బంగారానికి అవినాభావ సంబంధం ఉంది. భారతదేశంలో బంగారం అనేది ఆభరణంగా మాత్రమే కాకుండా.. ఆర్థిక భద్రతకు కూడా కీలకంగా ఉంటుంది. సంక్షోభ సమయాల్లో ఇది ఆదుకుంటుందనే భరోసా. సురక్షిత పెట్టుబడి సాధనంగా కూడా భావిస్తారు. పెద్దమొత్తంలో కొని రేట్లు పెరిగినప్పుడు అమ్ముతుంటారు. గోల్డ్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టి సంపాదిస్తున్న వారు కూడా ఉన్నారు. అందుకే ఇప్పుడు బంగారంపై పెట్టుబడి బహురూపాలుగా విస్తరించింది. అయితే గతంలో బంగారానికి లెక్కా పత్రం ఉండేది కాదు. కానీ ఇప్పుడు మాత్రం ఖచ్చితంగా లెక్కలుండాల్సిందే. పన్ను కట్టాల్సిందే. ఆభరణాలు, నాణేలు, బార్లు రూపంలో బంగారాన్ని కొనుగోలు చేస్తే వాటిని ఎంత కాలానికి విక్రయించారు అనే అంశంపై పన్ను ఆధారపడి ఉంటుంది. బంగారాన్ని కొనుగోలు చేసిన 3 సంవత్సరాల్లోపు విక్రయిస్తే స్వల్ప కాలంగానూ.. మూడేళ్లు మించితే దీర్ఘకాలంగానూ పరిగణించి మూలధన లాభంపై పన్ను విధిస్తారు. దీర్ఘ కాల పెట్టుబడులపై లాభాలు వస్తే పన్నులు కట్టాల్సి ఉంటుంది. బంగారాన్ని అమ్మి లాభాలు సంపాదిస్తే అందులో 20 శాతం క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ ఖచ్చితంగా కట్టాల్సిందే. బంగారం కొన్న మూడేళ్ల తర్వాత అమ్మితే ఎంత మొత్తంలో లాభం వచ్చిందో అందులో ఇరవై శాతం క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ కింద ప్రభుత్వానికి చెల్లించాల్సిందే. దానికి మినహాయింపులు లేవు. అలాగే గోల్డ్ బాండ్స్‌లో పెట్టుబడులు పెట్టినప్పుడు కూడా ఆ బాండ్స్‌లో వచ్చే లాభంలో ప్రభుత్వా నికి కొన్ని స్కీములను బట్టి 10 నుంచి 20 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఇక భారత ఆదాయపు పన్ను శాఖ నిబంధనల ప్రకారం.. ఇంట్లో ఎంత బంగారం అయినా దాచుకోవచ్చు. అయితే దీనికి కచ్చితమైన ప్రూఫ్స్ ఉండాలి. నిర్ణీత పరిమితికి మించి బంగారాన్ని ఇంట్లో ఉంచుకుంటే.. దానికి సంబంధించిన రుజువులు చూయించాలని చెబుతోంది సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్. బంగారం కొనుగోలు రిసిప్ట్స్ నుంచి దానికి డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనేది చూయించాల్సి వస్తుంది. పరిమితికి మించి బంగారం ఉన్నట్లయితే అప్పుడు రుజువులు చూయించాలి లేకుంటే ఆదాయపు పన్ను శాఖ దీనిని సీజ్ చేస్తుంది.

# చెత్త రికార్డుల లిస్ట్‌లో మొత్తం మనోళ్లే!

## స్పోర్ట్స్



ఐపీఎల్ 2025లో రాజస్థాన్ బౌలర్ సందీప్ శర్మ వేసిన చివరి ఓవర్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఒక్క ఓవర్‌లో 11 బంతులు వేసి, అత్యధిక బంతులు వేసిన భారత బౌలర్ల జాబితాలో చేరిపోయాడు. నో బాల్స్, వైడ్‌లు వరుసగా వేసిన సందీప్, ఢిల్లీ జట్టుకు పెద్ద స్కోరు చేయడానికి దారి తీసాడు. ఈ ఓవర్ అతని కెరీర్‌లో చెరగని ముద్ర వేసింది. ఐపీఎల్ 2025 సీజన్ రోజురోజుకీ మరింత ఉత్కంఠభరితంగా మారుతున్న తరుణంలో, ఢిల్లీ క్యాపిటల్స్ జం రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన 32వ మ్యాచ్‌లో ఓ ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ఢిల్లీ వేదికగా అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఈ పోరులో, బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ పరంగా చాలా రసవత్తరమైన ఘటనలు జరిగాయి. అయితే, ఈ మ్యాచ్‌లో అత్యంత దృష్టిని ఆకర్షించిన విషయం రాజస్థాన్ రాయల్స్ బౌలర్ సందీప్ శర్మ వేసిన విచిత్రమైన ఓవర్. సందీప్ చివరి ఓవర్‌లో మొత్తం 11 బంతులు వేసి, ఐపీఎల్ చరిత్రలో ఒకే ఓవర్‌లో అత్యధిక బంతులు వేసిన భారత బౌలర్ల అరుదైన జాబితాలో చేరిపోయాడు. ఈ జాబితాలో ఇప్పటికే మహ్మద్ సిరాజ్, తుషార్ దేశ్‌పాండే, శార్దూల్ ఠాకూర్ ఉన్నారు.మ్యాచ్ మొదట్లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తక్కువ స్కోరుకు పరిమితమవుతుందేమో అనిపించింది. మెక్‌గుర్క్ 9 పరుగులకే ఔటవగా, కరుణ్ నాయర్ మూడు బంతుల్లో డకౌట్ అయ్యాడు. అభిషేక్ పోరెల్ కొంత మెరుగైన ఆటతీరు కనబర్చినా, ఆఖరుకు 49 పరుగుల వద్ద ఔటయ్యాడు. కెఎల్ రాహుల్ 38 పరుగులతో నిలదొక్కుకున్నాడు. తర్వాత ట్రిస్టన్ స్టబ్స్ (34 నాటౌట్), కెప్టెన్ అక్షర్ పటేల్ (14 బంతుల్లో 34) భారీ బాణసంచా ప్రదర్శించి జట్టును బలమైన స్థితికి చేర్చారు. ఈ ప్రదర్శనతో ఢిల్లీ 188/5 స్కోరు చేసింది. ఇక దాని తర్వాత వచ్చిన మలుపే సందీప్ శర్మ వేసిన చివరి ఓవర్. మొదటి బంతిని వైడ్ వేసిన సందీప్, ఆ తర్వాత డాట్ బంతి వేసినా, వెంటనే వరుసగా మూడు వైడ్‌లు వచ్చాయి. తదనంతరం నో బాల్ వేసి, ఫ్రీ హిట్‌ను అశుతోష్ శర్మ బౌండరీకి పంపాడు. ఇలా అదనపు పరుగులు వరుసగా పెరుగుతూ, ఒత్తిడిలో సందీప్ పూర్తిగా ఆత్మవిశ్వాసం కోల్పోయాడు. ఈ ఓవర్ మొత్తం 11 బంతులు సాగడం తో పాటు, ఢిల్లీకి ఫినిషింగ్ పంచ్ ఇచ్చింది. ఇదే కారణంగా అతను ఒకే ఓవర్‌లో అత్యధిక బంతులు వేసిన భారత బౌలర్ల జాబితాలో చేరిపోయాడు.

### గంభీర్‌కు భారీ షాకిచ్చిన బీసీసీఐ!



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఘోర పరాభవం తర్వాత, బీసీసీఐ కీలకమైన నిర్ణయం తీసుకుంది. హెడ్ కోచ్ గౌతమ్ గాంభీర్ ఎంచుకున్న అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ టీ. దిలీప్, ఫిట్‌నెస్ కోచ్ సోహమ్ దేశాయ్ లను తొలగించారు. డ్రెస్సింగ్ రూమ్ లీకులు, పేలవమైన ప్రదర్శన ఈ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా పేలవ ప్రదర్శనపై బీసీసీఐ చర్యలు చేపట్టింది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎరికోరి తెచ్చుకున్న అసిస్టెంట్ స్టాఫ్ నుంచి కీలక వ్యక్తులను తొలగించింది. అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్‌లను తొలగించింది. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ఫేలవ ప్రదర్శన కనబర్చడంతో దిద్దుబాటు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది భారత క్రికెట్ బోర్డు. అభిషేక్ నాయర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టిన 8 నెలలకే ఈ జాబ్‌ను కోల్పోయారు. అయితే అభిషేక్ నాయర్‌పై చర్యలకు కేవలం బీజీటీలో టీమిండియా ప్రదర్శనే కారణం కాదని తెలుస్తోంది. డ్రెస్సింగ్ రూమ్ లీక్‌లతో సహా అంతర్గత సమస్యలు కూడా అతన్ని తొలగించేందుకు కారణం అయినట్లు సమాచారం. ఇక ఫీల్డింగ్ కోచ్ టీ.దిలీప్, స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌లను కూడా వారి వారి బాధ్యతల నుంచి బీసీసీఐ తొలగించింది. వీరిద్దరు టీమిండియాతో మూడేళ్లుగా పనిచేస్తున్నారు. కాగా.. వీరి తొలగింపులకు డ్రెస్సింగ్ రూమ్ లీకులతో సంబంధం లేదని తెలుస్తోంది. అయితే వీరిని తొలగిస్తున్నట్లు ప్రకటించిన బీసీసీఐ, మరి వీరి ప్లేస్‌లో ఎవరిని తీసుకుంటారో వెల్లడించలేదు. ప్రస్తుతం జట్టు సెటప్‌లో ఉన్న సీతాన్షు కోటక్ తన పాత్రలో కొనసాగుతాడు. దిలీప్ స్థానంలో ర్యాన్ టెన్ దస్కటే ఫీల్డింగ్ కోచ్ విధులను నిర్వహిస్తారని తెలుస్తోంది. ఫిట్‌నెస్ అండ్ కండిషనింగ్ కోసం, ప్రస్తుతం పంజాబ్ కింగ్స్‌తో ఉన్న అడ్రియన్ లె రౌక్స్, దేశాయ్ స్థానాన్ని భర్తీ చేస్తారని సమాచారం. కాగా భారత జట్టు జూన్ 20 నుండి ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కి ముందు ఈ తొలగింపులు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మరి తాను ఏరి కోరి తెచ్చుకున్న స్టాఫ్‌లో కొంతమందిని బీసీసీఐ తొలగించడంపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

### రికార్డు సృష్టించిన ఢిల్లీ



ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సూపర్ ఓవర్‌లో ఢిల్లీ గెలిచింది. ఐపిఎల్ చరిత్రలో సూపర్ ఓవర్‌లో అత్యధిక సార్లు గెలిచిన జట్టుగా ఢిల్లీ రికార్డు సృష్టించింది. ఇప్పటి వరకు ఐపిఎల్‌లో 15 సూపర్ ఓవర్లు జరగగా ఢిల్లీలో నాలుగు, పంజాబ్ కింగ్స్ మూడింట్లో విజయం సాధించింది. ఢిల్లీ జట్టు ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు సూవర్ ఓవర్ ఆడగా పంజాబ్ నాలుగు మ్యాచ్‌ల్లో సూపర్ ఓవర్ ఆడింది. ఈ సందర్భంగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడారు. సూపర్ ఓవర్‌తో గెలవడం చాలా బాగుందన్నారు. ఢిల్లీ జట్టులో అద్భుతమైన బౌలర్ 12 యార్కర్లు వేసిన తరువాత గెలవకుండా ఉంటామా? అని ప్రశంసించారు. పవర్ ప్లే చూసిన తరువాత భారీగా పరుగులు చేస్తామనుకోలేదని, ఎక్కువగా బ్యాటింగ్ గురించే చర్చలు జరిపామని అక్షర పటేల్ తెలియజేశారు. ఈ పిచ్‌పై బ్యాటింగ్ చేయడం అనేది కష్టంగా ఉందని ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లు అనుకున్నారని, తాము పిచ్‌ను అర్థం చేసుకొని భారీ స్కోరు సాధించామని వివరించారు. తాము బౌలింగ్ చేసేటప్పుడు అసలైన మజా ఉంటుందని భావించాం కానీ వారు దూకుడగా ఆడారని, ఈ క్రమంలో రెండు వికెట్లు పడిన తరువాత తమపై ఒత్తిడి తగ్గిందని అక్షర పటేల్ పేర్కొన్నారు. తాను బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించడం సంతోషంగా ఉందన్నారు.



# చిరంజీవి, బాలకృష్ణతో ఇక సినిమాలు చేయను

స్టార్ హీరోల సరసన కథానాయికగా నటిస్తూనే అడపాదడపా లేడి ఓరియెంటెడ్ చిత్రాలలో నటించి లేడి సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకుంది విజయశాంతి. అప్పట్లో స్టార్ హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. యాక్షన్ సినిమాలకి కేరాఫ్ అడ్రెస్‌గా కూడా మారింది. తెరపై ఖాకీ పాత్రలకే వన్నె తీసుకొచ్చిన విజయశాంతి యాక్షన్ సన్నివేశాల కోసం ఎలాండి డూప్ లేకుండా నటించేవారు. ఆమె వయసు 60కి సమీపిస్తున్నా కూడా అడపాదడపా సినిమాలలో నటిస్తూ మెప్పిస్తుంది. ఆ మధ్య మహేష్ బాబుతో సరిలేరు నీకెవ్వరు చిత్రంలో నటించిన విజయశాంతి ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రంలో నటించింది. కల్యాణ్ రామ్ హీరోగా నటించిన ఈ చిత్రం ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విజయశాంతి తన కెరీర్‌లో ఎక్కువగా మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణలతో కలిసి నటించింది. వీరి కాంబోలో వచ్చిన చాలా చిత్రాలు సూపర్ హిట్‌గా కూడా నిలిచాయి. అయితే ఇప్పుడు తిరిగి బాలకృష్ణ, చిరంజీవిలతో కలిసి నటించే ఛాన్స్ ఉందా అనే ప్రశ్న విజయశాంతికి ఎదురు కాగా, ఇకపై తాను వారితో సినిమాలు చేయనని సంచలన స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఎమ్మెల్సీగా ఎంపికైన నేపథ్యంలో బాధ్యతలు పెరిగాయి. ప్రజా కార్యక్రమాలతో బిజీగా ఉంటాం కాబట్టి మున్ముందు సినిమాలు చేసే అవకాశం ఉండదు. ఇక చిరంజీవి,బాలకృష్ణలతో నటించే అవకాశమే లేదు అని తేల్చేసింది లేడి సూపర్ స్టార్. విజయశాంతి.. చిరంజీవి కాంబోలో వచ్చిన గ్యాంగ్ లీడర్, యముడికి మొగుడు, స్వయం ఖుషి, పసివాడి ప్రాణం, కొండవీటి దొంగ, కొండవీటి రాజా, మెకానిక్ అల్లుడు, అత్తకు యముడు అమ్మాయికి మొగుడు, మహానగరంలో మాయగాడు, స్టూవర్ట్ పురం పోలీస్ స్టేషన్, రుద్రవీణ, మంచి దొంగ, సంఘర్షణ, దేవాంతకుడు, చాణక్య శపథం, యుద్ధభూమి, ధైర్యవంతుడు, ఛాలెంజ్, చిరంజీవి, ధర్మయుద్ధం చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఇక విజయశాంతి.. బాలయ్య కాంబోలో రౌడీ ఇన్స్‌పెక్టర్, లారీ డ్రైవర్, ముద్దుల మావయ్య, నిప్పురవ్వ, భార్గవ రాముడు, మువ్వ గోపాలుడు, అపూర్వ సహోదరులు, ముద్దుల కృష్ణయ్య, సాహస సామ్రాట్, భానుమతి గారి మొగుడు, ముద్దుల మేనల్లుడు, భలే దొంగ, ఇన్స్ పెక్టర్ ప్రతాప్, తల్లి తండ్రులు, దేశోద్ధారకుడు, పట్టాభిషేకం, రౌడీ రాణి, కథానాయకుడు, సంఘర్ష్ వంటి సినిమాలు రాగా, ఇందులో చాలా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. మున్ముందు తాను సినిమాలు చేయనని విజయశాంతి స్టేట్ మెంట్ ఇవ్వడంతో అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రమే విజయశాంతికి చివరి చిత్రం అవుతుందా అనేది చూడాలి.



# రెడ్ - వైట్ డ్రెస్‌లో బీచ్‌లో పిచ్చెక్కిస్తున్న కేట్ శర్మ..



# డబ్బులు అవసరం అంటే డైరెక్ట్‌గా అడుగుతా మంచు లక్ష్మీ ట్వీట్

టాలీవుడ్ నటి, మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మీ  సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్ గురైంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్ట్ వాటిని ఎవరూ నమ్మవద్దని అభిమానులను, సన్నిహితులను కోరింది. తనకు డబ్బులు అవసరమైతే డైరెక్ట్‌గా అడుగుతానని తెలిపింది. సోషల్ మీడియాలో ఎవరినీ నేను డబ్బులు అడగనని ట్వీట్ చేసింది. ఇలాంటి వాటి పట్ల దయచేసి అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరింది. ఈ విషయాన్ని ట్విటర్ ద్వారా వెల్లడించింది.  కాగా.. మంచు లక్ష్మీ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో బిట్‌కాయిన్, క్రిప్టోకరెన్సీకి సంబంధించిన పోస్టులు ప్రత్యక్షమయ్యాయి. దీంతో అప్రమత్తమైన మంచు లక్ష్మీ వెంటనే ట్విటర్ ద్వారా అభిమానులను,  సన్నిహితులను అలర్ట్ చేస్తూ ట్వీట్ చేసింది. కాగా.. మంచు లక్ష్మీ ఇటీవలే హైదరాబాద్‌లో గ్రాండ్ ఫ్యాషన్ షో నిర్వహించింది. టీచ్ ఫర్ ఛేంజ్ పేరిట నిర్వహించిన ఈ ఈవెంట్‌లో పలువురు టాలీవుడ్ సినీతారలు హాజరైన సందడి చేశారు. ఆమె తమ్ముడు మంచు మనోజ్ సైతం ఈవెంట్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరలైన సంగతి తెలిసిందే.



# వింటేజ్ కనెక్టివిటీతో అందరికీ కనెక్ట్ అయ్యే చిత్రం 'మధురం'

ఆచార్య, ఆర్ఆర్ఆర్ వంటి పలు క్రేజీ చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి 'మధురం' చిత్రంతో హీరోగా పరిచయమవుతున్నాడు ఉదయ్ రాజ్. రాజేష్ చికిలే దర్శకత్వంలో వస్తున్న మధురం సినిమాలో వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా నటించింది. శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్మెంట్‌బ్యానర్‌పై యం.బంగార్రాజు నిర్మించారు. 'ఎ మెమొరబుల్ లవ్' ట్యాగ్‌లైన్‌తో టీనేజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 18న శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా హీరో ఉదయ్ రాజ్ చిత్ర విశేషాలు పంచుకున్నారు. "చిన్నప్పట్నుంచీ చిరంజీవిపై ఇష్టం ఉండేది. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. తర్వాత 'ఆచార్య' షూటింగ్ టైమ్‌లో చిరంజీవితో మాట్లాడటం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. 12 ఏళ్లగా ఇండస్ట్రీలో ఉన్నా. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్‌గా వర్క్ చేశా. చాలా సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ ఆర్టిస్ట్‌గా నటించాను. బంగార్రాజు సపోర్ట్‌తో 'మధురం' చిత్రంలో హీరోగా మారా. దర్శకుడు రాజేష్ చికిలేతో నాకు ఎప్పట్నుంచో పరిచయం ఉంది. ఆయన ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సయిట్ అయ్యాను. నైంటీస్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఇది. పదవ తరగతి అమ్మాయి, తొమ్మిదో తరగతి అబ్బాయి మధ్య నడిచే ప్రేమకథ చాలా అందంగా ఉంటుంది. ఇందులో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తాను. చిన్న పిల్లాడిగా, స్కూల్ స్టూడెంట్‌గా, మిడిల్ ఏజ్ వ్యక్తిగా మూడు గెటప్స్ వేయడానికి చాలా కష్టపడ్డా. కొన్ని సీన్లలో కొంచెం చబ్బీగా కనిపిస్తా. మళ్లీ సన్నగా అవడం కోసం ఫుడ్ తినడం మానేసి కొన్ని రోజులు కేవలం నీళ్లు మాత్రమే తాగాను." అని ఉదయ్ రాజ్ తెలిపాడు. " డైరెక్టర్, నేను చదువుకుంది జెడ్‌పీహెచ్ స్కూల్‌లోనే కావడంతో అప్పటి విశేషాలను గుర్తు చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించాం. నైంటీస్‌లో స్కూల్స్ ఎలా ఉండేవి, అప్పటి పిల్లలు ఎలా బిహేవ్ చేశారనే వాటిపై కొన్ని రీసెర్చ్‌లు చేశాం. స్కూల్‌కి సైకిల్ వేసుకెళ్లి.. అమ్మాయి ముందు బ్రేక్ కొట్టడం, చేతులు వదిలేసి తొక్కడం లాంటి సీన్లతో పాటు విలేజ్ నేటివిటీ, వింటేజ్ సన్నివేశాలు అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. 90ల జనరేషన్‌కు పాత విషయాలను గుర్తుచేసేలా సినిమా ఉంటుంది. ఇందులో కథే హీరో అని భావిస్తారు. షూటింగ్ అంతా లైవ్ లొకేషన్‌లో చేశాం. హీరోయిన్‌గా తెలుగమ్మాయిని తీసుకోవాలనుకున్నా.. కొన్ని ప్రయత్నాలుచేశాం కానీ కుదరలేదు. అయితే వైష్ణవి సింగ్ మాత్రం చాలా బాగా పెర్ఫార్మ్ చేసింది. మధు, రామ్‌ల ప్రేమాయణమే ఈ మధురం చిత్రం. దర్శకుడు రాజేష్ చికిలే ఈ కథను చాలా అందంగా తీర్చిదిద్దారు." అని పేర్కొన్నాడు. " నాకు ఏదీ అంత ఈజీగా రాలేదు. చాలా కష్టపడితే కానీ అవకాశాలు వచ్చాయి. ఈ సినిమా విషయంలోనూ కొన్ని సమస్యలు ఫేస్ చేశాను. కానీ నిర్మాత బంగార్రాజు అన్ని విషయాల్లో సపోర్ట్‌గా నిలిచి నాకు ధైర్యాన్ని ఇచ్చారు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,